RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 262 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 29, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## డిజిపి కార్యాలయ ముట్టడికి బిజెవైఎం యత్నం

- తోపులాటలో బిజెవైఎం నేత భానుప్రకాశ్‌కు గాయాలు
- ఆస్పత్రికి తరలించి చికిత్స.. పోలీసులపై మండిపడ్డ బండి సంజయ్



హైదరాబాద్,జనవరి28(ప్రజామంటలు): ఎస్సై, కాని స్టేబుల్ అభ్యర్థులకు మద్దతుగా బీజేవైఎం చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. డీజీపీ ఆఫీసు ముట్టడికి వెళ్లిన నేతలు, కార్యకర్తలు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటనలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్ కు గాయాలయ్యాయి. హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు మార్కులు కలిపి న్యాయం చేయాలని బీజేవైఎం నేతలు డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. ముట్టడికి వచ్చిన కార్యకర్తల్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో నిరసనకారులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. పోలీసులు పలువురు మిగతా... 2లో

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా...

# సిద్ధమే..!

- నిజామాబాద్ నుంచే బిఆర్ఎస్ విజయం
- అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లలక్ష్యం
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు కెటిఆర్ శ్రీకారం



నిజామాబాద్,జనవరి28(ప్రజామంటలు): ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉన్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలపై ఊహాగానాల నేపథ్యంలో తాజాగా ఈ వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ నుండే బీఆర్ఎస్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యే, ఎంపీలు గెలవాలని సూచించారు. శనివారం మంత్రి కేటీఆర్ నిజామాబాద్‌లోపర్యటించారు. స్థానికంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అందులో భాగంగా రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను ప్రారంభించారు. అనంతరం ఇందూరు కళాభారతికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి ముందస్తుపై పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఐ.టీ, పురపాలక శాఖామాత్యులు కే. తారకరామారావు స్పష్టం చేశారు. రూ.22 కోట్లతో నూతనంగా నిర్మించిన కంటేశ్వర్ కమాన్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించారు. పాత కలెక్టరేట్ వద్ద రూ.50 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఇందూరు కళాభారతి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన కాకతీయ సాండ్ బాక్స్ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్పాల్గొన్నారు. ఇందూరు కళాభారతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో నిజామాబాద్ జిల్లా ముందు వరుసలో నిలుస్తూ యావత్ తెలంగాణకు మార్గదర్శకంగా నిలిచిందని గుర్తు చేశారు. అందుకే నిజామాబాద్ జిల్లా అంటే ముఖ్య మంత్రి కేసీఆర్‌కు ప్రత్యేకమైన అభిమానమని అన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి ఇటీవలే సమీక్ష నిర్వహించారని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని అన్నారు. ఇందులో భాగంగానే కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, బాలలు, అన్ని వర్గాల ప్రజలకు చక్కటి కానుక అందించేలా ఇందూరు కళాభారతి నిర్మాణానికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా అన్ని హంగులు, అధునాతన వసతులతో అలరారేలా కళాభారతి డిజైన్ రూపొందించడం జరిగిందన్నారు. గడిచిన ఎనిమిదిన్నరేళ్ల కాలంలో ఒక్క నిజామాబాద్ నగర అభివృద్ధికే ప్రభుత్వం రూ.936 కోట్లు ఖర్చు చేసిందని, ఇంకనూ చేపట్టాల్సిన అభివృద్ధి పనులు అనేకం ఉన్నాయని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. మరో నెలన్నర రోజుల్లో పూర్తి కానున్న మిగతా... 2లో



## రాష్ట్రంలో 60 లక్షల మంది

# రైతులకు రైతుబంధు

- ఇప్పటివరకు రూ.65 వేల కోట్ల రైతుబంధు సాయం
- ఎనిమిదేండ్లలో 46 వేల చెరువులను పునరుద్ధరించాం
- నాలుగేళ్లలోనే కాళేశ్వరాన్ని అతితక్కువ సమయంలో నిర్మించాం
- 45 లక్షల ఎకరాలకు సమృద్ధిగా సాగునీరు సరఫరా
- 3.5 కోట్ల టన్నుల ధాన్యం పండించే ద స్థాయికి చేరుకున్నాం
- టెక్నాలజీ విషయంలో ఇండియా ఇంకా వెనుకబడే ఉంది
- ఇన్నోవేషన్‌లో తెలంగాణ ఎంతు ముందుంది
- నిజామాబాద్ పర్యటనలో మంత్రి కెటిఆర్ వెల్లడి
- కెటిఆర్ కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేసిన ఎన్ఎస్‌యూఐ

నిజామాబాద్,జనవరి28(ప్రజామంటలు): రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇప్పటివరకు రూ.65 వేల కోట్ల రైతుబంధు సాయం అందించామని చెప్పారు. నిజామాబాద్ పట్టణంలో కాకతీయ స్యాండ్ బాక్స్ ఆధ్వర్యంలో జరిగిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఎనిమిదేండ్లలో 46 వేల చెరువులను పునరుద్ధరించామన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరాన్ని అతితక్కువ సమయంలో నిర్మించామన్నారు. 45 లక్షల ఎకరాలకు సమృద్ధిగా సాగునీరు అందుతున్నదని చెప్పారు. 2014లో తెలంగాణలో 68 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే పండిందని, 2022 నాటికి 3.5 కోట్ల టన్నులు పండించే స్థాయికి చేరుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో నష్టాల్లో ఉన్న విజయ డెయిరీ లాభాల బాటపట్టిందని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు నిత్యం ఆదాయం సమకూరు తుందని చెప్పారు. 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు నడుస్తున్నదని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రత్యేక మిగతా... 2లో



## కూలిన రెండు యుద్ధవిమానాలు

- సురక్షితంగా బయటపడ్డ పైలెట్లు
- మధ్యప్రదేశ్ మెరేనా ప్రాంతంలో కూలినట్లు వెల్లడి
- రాజస్థాన్‌లో మరో ఛార్టెడ్ విమాన ప్రమాదం

న్యూఢిల్లీ,జనవరి28(ప్రజామంటలు): భారత వాయుసేనకు చెందిన మూడు యుద్ధ విమానాలు శనివారం కుప్పకూలాయి. మధ్యప్రదేశ్‌లో శిక్షణలో ఉన్న రెండు ఫైటర్ జెట్లు, రాజస్థాన్‌లో మరో యుద్ధవిమానం ప్రమాదానికి గురైనట్లు రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. రోజువారీ శిక్షణలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ఎయిర్ బేస్ మిగతా... 2లో

## రాహుల్ జోడోకు విస్తృత భద్రత కల్పించాలి

- శక్రవారం నాటి ఘటనలు దురదృష్టకరం
- అమిత్‌షాకు లేఖ రాసిన కాంగ్రెస్ నేత ఖర్గే



న్యూఢిల్లీ,జనవరి28(ప్రజామంటలు): భారత్ జోడో యాత్రకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను



## ఫ్లోరైడ్ బాధితుడు అంశాల స్వామి మృతి

- సంతాపం ప్రకటించిన సిఎం కెసిఆర్, మంత్రులు

నల్లగొండ,జనవరి28(ప్రజామంటలు): ఫ్లోరోసిస్ బాధి తుడు, పోరాటయోధుడు అంశాల స్వామి కన్ను మూశారు. 32 ఏండ్ల స్వామి.. ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడి చనిపోయారు. నల్లగొండ జిల్లా శివన్న గూడెం గ్రామానికి చెందిన స్వామి చిన్నతనంలోనే ఫ్లోరోసిస్ బారినపడ్డారు. ఫ్లోరైడ్ రక్కసిని తరమి కొట్టాలని అవిశ్రాంతంగా పోరాడారు. ఫ్లోరైడ్ బాధి తుల తరఫున గళం వినిపించారు. మిగతా... 2లో

### శరవేగంగా వరంగల్ సూపర్

## స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం

- త్వరలోనే వైద్యకళాశాలల ప్రొఫెసర్ల రిక్రూట్‌మెంట్
- వరంగల్ పర్యటనలో మంత్రి హరీష్ రావు వెల్లడి



వరంగల్,జనవరి 28(ప్రజామంటలు): ప్రతి పేదవాడికి ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి హరీష్ రావు అన్నారు. ఆ సంకల్పంతోనే వరంగల్‌లో 24 అంతస్థుల భారీ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు. వరంగల్ సెంట్రల్ జైల్ స్థలంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. రూ.1100 కోట్లతో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం 2023 చివరి కల్లా పూర్తవుతుందని చెప్పారు. అయితే ఆస్పత్రి నిర్మాణంపై కొందరు నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారని.. హాస్పిటల్ అందుబాటులోకి వచ్చాక విమర్శించిన నోళ్లు మూతబడుతాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొదలుపెట్టినప్పుడు కూడా మిగతా... 2లో





## మోడీ విజన్‌తో స్టార్టప్‌ల పోటీ

- జి-20 సన్నాహక సదస్సులో కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి 28(ప్రజామంటలు): తాజ్ కృష్ణలో స్టార్టప్ 20 ఇండియా సదస్సు ప్రారంభమైంది. స్టార్టప్ 20 సదస్సు జి-20 సభ్యదేశాల ప్రతినిధులు హాజరయ్యారు. స్టార్టర్ కంపెనీల అభివృద్ధి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో స్టార్టప్ సంస్థల సమన్వయంపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'జి-20 సమావేశాలకు దేశం నాయకత్వం వహిస్తుండటం గర్వంగా ఉంది. వన్ ఎర్త్ వన్ ఫ్యామిలీ వన్ ఫ్యూచర్ ఇండియా నినాదం. స్టార్టప్ 20 ఇన్సెప్షన్ సమావేశానికి హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం ఆనందంగా మిగతా... 2లో



## తెలంగాణ ఆర్టీసీ వినూత్న ప్రయోగం

- ప్రయోగాత్మకంగా 9 బస్సుల్లో రేడియో ఏర్పాటు
- టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ప్రారంభం

హైదరాబాద్,జనవరి28(ప్రజామంటలు): ప్రయాణికులకు మరింతగా చేరువ అయ్యేందుకు కొత్త ఆలోచనలతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్‌ఆర్టీసీ ముందుకు మిగతా... 2లో



### మైనార్టీలకు మున్సిపల్ వైస్ చైర్మన్‌గా

## అవకాశం కల్పించండి

- జగిత్యాల ఎమ్మెల్యేని కలసిన మైనార్టీ నాయకులు

జగిత్యాల జనవరి 28 (ప్రజామంటలు): మున్సిపల్ వైస్ చైర్మన్‌గా మైనార్టీలకు అవకాశం కల్పించాలని కోరుతూ శనివారం జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు ఎం.ఏ. బారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే మిగతా... 2లో

## అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

- పురపాలికలో కుటుంబ పాలనతోనే సమస్యలు
- చైర్మన్ ను మార్చమన్నామే తప్ప అవిశ్వాసం కొరలే
- ఎమ్మెల్యేపై అవాస్తవ ఆరోపణలు
- బీజేపీలోకి పోవడానికే చైర్మన్ పన్నాగం
- ప్రెస్ మీట్‌లో కౌన్సిలర్లు



జగిత్యాల, జనవరి 28 (ప్రజా మంటలు): జగిత్యాల మునిసిపల్‌లో ముగ్గురు చైర్మన్ల కుటుంబ పాలనతో నేటి సమస్యలకు కారణమైందని, తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యే సంజయ్ పై లేనిపోని ఆరోపణలు చైర్మన్ శ్రావణి చేసిందని, బిజెపి లో చేరడానికి ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేశారని జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్లు పత్రికా సమావేశంలో ఆరోపించారు. చైర్పర్సన్ వెనుక ఎవరు ఉండి మాట్లాడిస్తున్నారో జగిత్యాల ప్రజానీకానికి తెలుసని, జగిత్యాల ప్రెస్ క్లబ్ లో పురపాలిక కౌన్సిలర్లు విలేకరుల మిగతా... 2లో

## ప్రజానాడి





## ఢిల్లీ కాలుష్యంపై కానరాని ప్రణాళిక..?

- దీర్ఘకాలిక చర్యలను పట్టించుకోని ప్రభుత్వాలు
- కఠిన నిర్ణయాలతో సాధ్యమంటున్న పర్యావరణ వేత్తలు



న్యూఢిల్లీ,జనవరి28(ప్రజామంటలు):ఢిల్లీ కాలుష్యంపై చర్చలు తప్ప కార్యాచరణ తీసుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కాలుష్యం తీవ్రస్థాయికి చేరినా, చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి కాలుష్యం వ్యాప్తి చెందకుండా గట్టి చర్యలు తీసుకోవడం లేదు. చలికాలానికి తోడు ఇటీవల కాలుష్యం స్థాయి పెరిగిందన్న ఆందోళనతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో పంటలను తగులబెట్టే చర్యలను అడ్డుకోవడం లేదు. దేశ రాజధాని ఢిల్లీ శీతాకాలంలో ఊపిరాడక మిగతా... 2లో

## కిల్లిమంజారో పర్వతాన్ని అధిరోహించిన బానోత్ వెన్నెల

- కామారెడ్డి గిరిజన బాలిక అరుదైన ఘనత

కామారెడ్డి,జనవరి28(ప్రజామంటలు): జిల్లాకు చెందిన ఓ గిరిజన బాలిక అరుదైన ఘనత సాధించింది. 26న టాంజానియాలోని కిలిమంజారో పర్వత శిఖరాన్ని అధిరోహించింది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం, సోమవరం పేట గ్రామానికి చెందిన బానోత్ వెన్నెల ఈ అరుదైన ఘనత సాధించింది. బాల్యం నుంచే పర్వతారోహణపై ఇష్టం పెంచుకున్న వెన్నెల అందుకు అవసరమైన శిక్షణ తీసుకుంది. జనవరి 19న యాత్ర ప్రారంభించి జనవరి 26న కిలిమంజారో పర్వత శిఖరం చేరుకుంది. అక్కడ మువ్వన్నెల జెండా ఎగురవేసింది.



## మైనార్టీలకు మున్సిపల్ వైస్ చైర్మన్‌గా
# అవకాశం కల్పించండి

**(మొదటి పేజీ తరువాయి)**
డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలసి, వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బారీ మాట్లాడుతూ కొన్నేళ్లుగా జగిత్యాల మున్సిపల్‌లో వైస్ చైర్మన్లుగా మైనార్టీలకు అవకాశం కల్పించేవారని, 2020 మున్సిపల్ ఎన్నికల అనంతరం వైస్ చైర్మన్‌గా మైనార్టీలకు అవకాశం కల్పించకపోవడం బాధాకరమన్నారు. జగిత్యాల నియోజకవర్గ మైనార్టీలు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పక్షాన ఉన్నారని, జగిత్యాల మున్సిపల్ లో మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్గా మైనార్టీలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జుబేర్ మాలిక్, గాయసోద్దీన్, అజహార్, ఇర్ఫాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

**(మొదటి పేజీ తరువాయి)**
నిర్వహించిన సమావేశంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడేండ్లుగా కౌన్సిల్లో కౌన్సిలర్లు అనేక సమస్యలను ఎదురుకొంటున్నారని, ప్రతి పురపాలికల్లో ఒకే చైర్మన్ ఉంటారని, జగిత్యాల లో మాత్రం ముగ్గురు చైర్మన్లు ఉన్నారన్నారని, వీరి కుటుంబ పాలంతోనే కౌన్సిల్లో ఈ సమస్యకు దారితీసిందని వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు.
ఇంకా, అయినా ఈ సమస్య పరిష్కార దిశగా శ్రావణి ఏనాడు ప్రయత్నించలేదని, ప్రతి ఇబ్బందిని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చామని, ఓపికపట్టండంటూ మాకే హితబోధ చేసిన ఎమ్మెల్యే సూచనకు కట్టుబడి ఇన్నాళ్ళు మౌనంగా సహించమని, అయినా పురపాలిక లో పాలనాపరంగా కొత్త ధనాన్ని చూపించాల్సిన చైర్మన్ శ్రావణి, ఆదిశగా పోలేదన్నారు. కౌన్సిలర్లందరం కేవలం చైర్మన్ ను మార్చాలని కోరామని, అవిశ్వాస తీర్మానం కొరలేదన్నారు. పార్టీ మారేందుకు నిచ్చయించుకొన్న చైర్మన్ శ్రావణి ఎమ్మెల్యే సంజయ్ పై నిరాధార ఆరోపణలు చేసిందని, చైర్మన్ ప్రెస్ మీట్ ను లైవేలో తన ఫేస్ బుక్ లో టెలికాస్ట్ ఎం.పి.అరవింద్ చేశాడని, శ్రావణి ఆరోపణల వెనుక ఎవరు ఉన్నారో ప్రజలకు అర్థమైందన్నారు.
కౌన్సిలర్ శివకేసరి బాబు మాట్లాడుతూ జగిత్యాల పట్టణం ఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదనతో ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ ఎస్ పాలనలో అభివృద్ధి జరగాలన్న లక్ష్యంతో పనిచేశారన్నారు. ఇదే కోవలో ఏ రాజకీయ అనుభవం లేని బోగ శ్రావణి కి అధిష్టానం అవకాశం కల్పిస్తే మేమందరం మూకుమ్మడిగా అంగీకరించడం జరిగిందన్నారు. గత మూడేండ్లుగా జగిత్యాల మునిసిపల్ లో కమిషనర్లు పట్టుమని పది రోజులు పనిచేయడం లేదని, దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఒక సమర్థ మహిళా కమిషనర్ జగిత్యాల మునిసిపల్ వస్తుంటే, ఎందుకు శ్రావణి ఒప్పుకోలేదని ప్రశ్నించారు.
కౌన్సిలర్ అడువాల జ్యోతి మాట్లాడుతూ, తన తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు ఎమ్మెల్యే పై శ్రావణి అనవసర ఆరోపణలు చేశారన్నారు. గత మూడేండ్లుగా ఎమ్మెల్యే వేధిస్తున్న విషయం ప్రజల్లోకి ఎందుకు తీసుకు పోలేదని ప్రశ్నించారు. పార్టీ మారే ఆలోచనల్లో ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేశారన్నారు. ఎమ్మెల్యే సంజయ్ పద్మశాలిలకు ఎన్నో అవకాశాలు కల్పించారని, మునిసిపల్ ఎన్నికల్లో 10 సీట్లు పద్మశాలిలకు కేటాయించగా 5 గురు గెలిచారన్నారు. రాయికల్ మునిసిపల్ చైర్మన్ పదవి కూడా పద్మశాలిలకు ఇచ్చారన్న విషయం శ్రావణి గుర్తుచేసుకోవాలన్నారు. మూడేండ్లుగా పురపాలికపై సుపరిపాలన ఎందుకు అందించలేదని జ్యోతి ప్రశ్నించారు.
కౌన్సిలర్ పంబాల రాము మాట్లాడుతూ చైర్మన్ హోదాలో శ్రావణి మునిసిపల్ అభివృద్ధి కి కృషిచేయాల్సి ఉన్నా తన కుటుంభం కోసం తపన పడిందని ఎక్కడ లేని విధంగా ముగ్గురు చైర్మన్ లతో కౌన్సిలర్ లు అందరూ ఇబ్బంది పడ్డారని, బిజెపి కనుసన్నల్లోనే శ్రావణి ఎపిసోడ్ నడిచిందని పార్టీ మారేదుంటే మారాలని అనవసర ఆరోపణలను ఎమ్మెల్యేపై చేయడం దురదృష్టకరమని కౌన్సిలర్ రాము అన్నారు. ఈ సమావేశములో కౌన్సిలర్ లు బండారి రజని (నరేందర్), తోట మల్లికార్జున్, తరున్నమ్, అనీస్ కు తేజ (కోఆప్షన్), చదువుల తిరుపతమ్మ, ముస్కు నారాయణ రెడ్డి, సమండ్లవాణి, బద్దం లత జగన్, బోడ్ల జగదీష్, కూతురు రాజేష్, ఆరుముల్ల నర్సమ్మ, జంబర్తి రాజ్ కుమార్, కూతురు పద్మ, శ్రీకాంత్, చుక్క నవీన్, ఆస్మా అంజుమ్, సిరికొండ భారతి, పంబల రామ్ కుమార్, కోలగాని ప్రేమలత, కోరే గంగ మల్లు, పిట్ట ధర్మరాజు, క్యాదాసు నవీన్, ఎస్ .కె. చాంద్, వానరాసి మల్లవ్వ, అల్లె గంగసాగర్, మేక పద్మావతి, ఒద్ది శ్రీలత, దాసరి లావణ్య, సిరికొండ పద్మ, ఒల్లెపు రేణుక, బాలే లత లు ఉన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా... సిద్ధమే..!

**మొదటి పేజీ తరువాయి..**
ఐ.టీ హబ్ నిర్మాణానికి ప్రారంభోత్సవం చేసేందుకు తాను మళ్ళీ నిజామాబాద్ లో పర్యటిస్తానని అన్నారు. అంతకముందు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిపేందుకు శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆర్మూర్, బోధన్ నియోజకవర్గాల శాసనసభ్యులు జీవన్ రెడ్డి, షకీల్ ఆమీర్ మంత్రి కెటిఆర్‌తో కలిసి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో వచ్చారు. హెలిప్యాడ్ వద్ద రాజ్యసభ సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, ఎమ్మెల్సీలు రాజేశ్వర్ రావు, వి.గంగాధర్ గౌడ్, రాష్ట్ర మహిళా సహకార సంస్థ చైర్ పర్సన్ ఆకుల లలిత, మేయర్ దండు నీతూకిరణ్, కలెక్టర్ సి.నారాయణరెడ్డి, పోలీస్ కమిషనర్ కేఆర్.నాగరాజు, అదనపు కలెక్టర్ లు చిత్రామిశ్రా, చంద్రశేఖర్, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మార్కుఫెడ్ చైర్మన్ గంగారెడ్డి, డీ సీ ఎం ఎస్ చైర్మన్ మోహన్ తదితరులు కెటిఆర్ను కలిసి పూల మొక్కలు, బొకేలు అందించి ఘన స్వాగతం పలికారు. భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కాకతీయ సాండ్ బాక్స్ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్పాల్గొన్నారు. కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ మంత్రి కెటిఆర్పర్యటన కొనసాగింది.



మంత్రి కే. తారకరామారావు కు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా ఉదయం 9.30 గంటలకు మంత్రి కెటిఆర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్నారు. రాష్ట్ర రోడ్లు–భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,

# రాహుల్ జోడోకు విస్తృత భద్రత కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి..**
కోరారు. రాహుల్ యాత్రలో భద్రతా లోపాలు తలెత్తడం, ఆ కారణంగా కశ్మీర్‌లో శుక్రవారంనాడు యాత్ర నిలిపివేయాల్సి రావడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకువెళ్లారు. భారత్ జోడో యాత్ర సజావుగా సాగేందుకు తగినంత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు తగిన జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు అమిత్‌షాకు ఖర్గే శనివారంనాడు ఒక లేఖ రాశారు. ఖాజిగుండ్‌లో రాహుల్ గాంధీ చుట్టూ ఉన్న భద్రతా సిబ్బందిని జమ్మూకశ్మీర్ పోలీసులు శుక్రవారం ఉపసంహరించడంతో యాత్రను సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఖర్గే లేఖ ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే రెండు రోజుల్లో పెద్ద సంఖ్యలో జనం యాత్రలో పాల్గొంటారని మేము అంచనా వేస్తున్నాం. శ్రీనగర్‌లో ఈనెల 30న ముగింపు సభ కూడా జరుపుతున్నాం. యాత్ర ముగింపు సందర్భంగా జరుపుతున్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు, ఇతర రాజకీయ పార్టీల ముఖ్య నేతలు హాజరవుతున్నారని తెలిపారు. అమిత్‌షా వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని, యాత్ర ముగిసేంత వరకూ తగిన భద్రతా ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నామని ఆ లేఖలో ఖర్గే కోరారు. భారత్ జోడో యాత్రలో దురదృష్టవశాత్తూ భద్రతా వైఫల్యాలు తలెత్తడంతో తాను ఈ లేఖ రాయాల్సి వస్తోందని అన్నారు. రాహుల్ గాంధీ సెక్యూరిటీ డిటైల్స్ ఇన్‌చార్జి సలహా మేరకే యాత్రను సస్పెండ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. యాత్ర పూర్త య్యేంత వరకూ పూర్తి భద్రత కల్పించ గలమంటూ జమ్మూ కశ్మీర్ పోలీసులు చేసిన ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని, అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. భారత్ జోడో యాత్రలో సామాన్య ప్రజానీకం పెద్ద సంఖ్యలో హాజరవు తున్నందున ఏ రోజు ఎంతమంది హాజరవుతారనేది అంచనా వేసి చెప్పడం నిర్వాహకులకు కష్టమవుతుందని, సామాన్య ప్రజానీకం భారత్ జోడో యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని ఆ లేఖలో ఖర్గే హోం మంత్రి దృష్టికి తెచ్చారు. రాహుల్ సారథ్యంలోని భారత్ జోడో యాత్ర గత ఏడాది సెప్టెంబర్ 7న కన్యాకుమారిలో ప్రారంభమై 12 రాష్ట్రాల్లో పర్యటించి ఈనెల 30న శ్రీనగర్‌లో ముగియనుంది. 3,500 కిలోమీటర్ల మేర కాంగ్రెస్ చేపట్టిన పాదయాత్ర ఆ పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. అయితే, ఇది రాజకీయ యాత్ర కాదని, దేశంలో పెరుగుతున్న విద్వేషాల నుంచి ఐక్య భారతాన్ని సాధించేందుకు నిర్వహిస్తున్న యాత్ర అని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది.

## ఢిల్లీ కాలుష్యంపై
# కానరాని ప్రణాళిక..?

**మొదటి పేజీ తరువాయి..**
ఉక్కిరిబిక్కిరవడం ప్రతి ఏటా ఉన్నదే. కానీ, ఏయేటికాయేడు ఏవేవో కార్యక్రమాలతో సమస్య పరిష్కారానికి ఏదో కృషి జరుగుతున్నట్టుగా ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం మాత్రం కొనసాగిస్తున్నారు. సుప్రీం జోక్యం చేసుకోవడం, తరవాత సమాధానం ఇవ్వడం జరిగిపోతోంది. సుప్రీం కోర్టు ఆగ్రహించడం, పరిష్కార మార్గాలకు ప్రయత్నించడం ఎప్పటినుంచో ఉన్నదే. ఢిల్లీ ప్రజలకు ఊపిరిపోసేందుకని గతంలో దీపావళిని నియంత్రించేందుకు ప్రయత్నించి విమర్శలు కూడా ఎదుర్కొన్నది. ప్రజల శ్రేయస్సును పట్టించుకోవాల్సిన ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రయోజనాల కారణంగానో, పరస్పర వైరాల వల్లనో ఇంతటి తీవ్రమైన విషయంలో కూడా నిర్లక్ష్యాన్ని చూపుతున్నప్పుడు న్యాయస్థానం ఈ మాత్రం చొరవ చూపుతున్నందుకు సంతోషించాల్సిందే. తాను ముందుచూపుతో ప్రవేశ పెట్టిన వాహనాల సరి,బేసి విధానం ఈ ఏడాది కాలుష్యాన్ని నాలుగోవంతు తగ్గించిందని కేజీవ్రాల్ చెప్పుకుంటూంటే, బీజేపీ నాయకులు వేరే లెక్కలేవో చూపుతున్నారు. పొరుగు రాష్ట్రాల్లో రైతులు పంట కోతల అనంతరం మిగిలిన గడ్డిదుబ్బులను పొలాల్లో తగలబెట్టడం వల్లే ఢిల్లీ 'గ్యాస్ చాంబర్'లాగా మారిపోతున్నదన్న కేజీవ్రాల్ వాదన ఇరుగు పొరుగు రాష్ట్రాలకు ఎలాగూ రుచించదు. ఉత్తర్‌ప్రదేశ్ బీజేపీ నాయకుడు ఒకరు కేజీవ్రాల్‌ను తప్పుబడుతూ పాకిస్థాన్, చైనాలు కుట్రపూరితంగా విడుదల చేస్తున్న విషవాయువులే కాలుష్యానికి కారణమంటూ కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. పరిస్థితి ప్రమాదకరస్థాయికి చేరడంతో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం వంటి ఏవో తాత్కాలిక ఉపశమన చర్యలు మాత్రం ఎప్పటిలాగే అమల్లోకి వచ్చాయి. శాశ్వత పరిష్కారం మాత్రం కనుచూపులో కనిపించడం లేదు. కోట్లాదిమంది ప్రాణాలను బలిపెడుతున్నందుకు సిగ్గుగా లేదా? గతంలోనే అని సుప్రీం మొన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర వ్యాఖ్యలే చేసింది. ప్రజల జీవించే హక్కును పరిరక్షించడానికి కట్టుబడి ఉన్నానని చెబుతూ, పంట వ్యర్థాల దహనం జరగనీయకుండా ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాలకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. గత ఆదేశాలన్నీ గంగలో కలిపినందుకు చీవాట్లు పెడుతూ, ఎక్కడ పంట తగులబెట్టినట్టు తనకు తెలిసినా సర్పంచ్ నుంచి చీఫ్ సెక్రటరీ వరకూ ఎవ్వరినీ వదలబోనని హెచ్చరించింది. గడ్డి దుబ్బులను తగులబెట్టే అలవాటును రైతులకు దూరం చేసేందుకు ప్రత్యేక యంత్రాలు అందించమన్నది, ఆ దురలవాటుకు దూరంగా ఉన్నవారిని ఎలా ప్రోత్సహించాలో కూడా సూచించింది. రైతులను ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్ళించడం, సెప్టెంబరు నాటికల్లా కోతలు పూర్తయ్యే పంటరకాలను ప్రవేశపెట్టడం, గడ్డిదుబ్బులను ఎరువుగా, మేతగా మార్చడం వంటి ప్రతిపాదనలపై చర్చ జరిగినట్టు చెబుతున్నారు. బయో పార్కులు ఏర్పాటు చేయడమే ఈ సమస్యకు పరిష్కారమని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ సూచించారు. గడ్డిదుబ్బులను వేరొకచోటకు తరలించడం అదనపు భారంగా రైతులు భావిస్తారు కనుక ఆ పనికి ప్రభుత్వాలే పూనుకోవాలని మరికొందరి సూచన. ఢిల్లీ భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ఏవో ఒకటి రెండు అంశాల పరిష్కారంపై దృష్టిపెడితే సరిపోదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరిస్తే తప్ప తాత్కాలిక ఉపశమనం కూడా ప్రజలకు దక్కని పరిస్థితి ఏర్పడింది. దీనికి శాశ్వత ప్రణాళిక అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## ఫ్లోరైడ్ బాధితుడు
# అంశాల స్వామి మృతి

**మొదటి పేజీ తరువాయి..**
శుక్రవారం సాయంత్రం తన ఇంటివద్ద ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి స్వామి కిందపడిపోయారు. దీంతో మెడకు గాయమవడంతో స్థానికంగానే చికిత్స చేయించుకు న్నారు. అయితే పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. ఫ్లోరోసిస్ బాధితుడు స్వామి మృతిపట్ల సీఎం కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఫ్లోరోసిస్ సమస్య అనగానే స్వామి పేరు గుర్తు కొస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో స్వామి పోరాటం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందని వెల్లడించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంశాల స్వామి మృతిపట్ల మంత్రి కేటీఆర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బాధితుడైన స్వామి ఎలోరైడ్ సమస్యపై అవిశ్రాంతంగా పోరాడారు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి. ఎప్పటికీ తన మనసులో గుర్తుండిపోతాడు. అతని ఆత్మకు శాంతి చేకూరాలి' అని ట్వీట్ చేశారు. అంశాల స్వామి మృతికి మంత్ఇ జగదీశ్ రెడ్డి కూడా సంతాపం ప్రకటించారు. ఆయన పోరాటం మరువలేనిదన్నారు. ఈ కారణంగానే కెసిఆర్ నల్లగొండలో ఫ్లోరైడ్ నిర్మూలనకు చర్యలు తీసుకున్నారని అన్నారు.

# మోడీ విజన్‌తో స్టార్టప్‌ల పోటీ

**మొదటి పేజీ తరువాయి..**
ఉంది. యువతలో ఉన్న అభిరుచి, ఆసక్తి వల్లే మన దేశంలో స్టార్టప్ సంస్థలు విజయ పథంలో దూసుకెళ్తున్నాయి. కొవిడ్ ను దేశం ఎలా ఎదుర్కుందో పొరుగు దేశాలు చూశాయి. మా ప్రభుత్వం స్టార్టప్ కోసం ఎన్నో విధానపరమైన నిర్ణయాలను తీసుకుంటుంది. స్టార్టప్ సంస్థల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ఇంక్యుబేటర్స్‌ను తీర్చిదిద్దింది. ఏడేళ్లలోనే మోదీ విజన్ వల్ల స్టార్టప్ సంస్థలతో దేశం పోటీపడగలిగిందని పేర్కొన్నారు.

## ధన్‌బాద్ ఆస్పత్రిలో
# ఘోర అగ్నిప్రమాదం

### డాక్టర్ దంపతులు సహా ఆరుగురు సజీవదహనం

**ధన్‌బాద్,జనవరి28(ప్రజామంటలు):** జార్ఖండ్ ఓ ఆసుపత్రిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో డాక్టర్ దంపతులతో కలిసి ఆరుగురు మరణించారు. ఈ దుర్ఘటన జార్ఖండ్ రాష్ట్రంలోని ధన్‌బాద్ నగ రంలో శుక్రవారం రాత్రి జరిగింది. ధన్‌బాద్ నగరం పురానాబజార్ లోని హాజ్రా ఆసుపత్రిలో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. అగ్నికీలలతో పొగ కమ్ముకోవడంతో ఇద్దరు డాక్టర్లతో కలిసి మొత్తం ఆరుగురు మరణించారు. అగ్నిప్రమాదం జరిగినపుడు ఆసుపత్రిలో ఉన్న మరో 9 మందిని స్థానికులు కాపాడారు. ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో డాక్టర్ వికాస్ హాజ్రా, అతని భార్య ప్రేమ హాజ్రా, ఇతర ఆసుపత్రి ఉద్యోగులు నలుగురు మరణించారు. ఆసుపత్రి రెండో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాదం మొదటి అంతస్తుకు వ్యాపించింది. నిద్రలో ఉన్న వారు ఈ అగ్నిప్రమాదం నుంచి బయటపడ లేదు. ఆసుపత్రిలో ఉన్న మరో 9 మందిని పాటలీపుత్ర నర్సింగ్ హోంకు తరలించారు. ఆసుపత్రి లో అగ్నిమాపక సాధనాలు లేవని, సెక్యూరిటీ సిబ్బంది కూడా లేరని అగ్నిమాపక శాఖ అధికారులు చెప్పారు.
రెండు అగ్నిమాపక వాహనాలు వచ్చి ఆసుపత్రిలో రాజుకున్న మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో ఓ డాక్టర్ దంపతులతో పాటు వారి బంధువు, మరో ఇద్దరు సిబ్బంది ఉన్నారని ధన్ బాద్ డీఎస్పీ అరవింద్ కుమార్ చెప్పారు.
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతుల్లో వారి మేనల్లుడు కూడా ఉన్నారని చెప్పారు. హాస్పిటల్ కాంప్లెక్స్‌లోనే వారి ఇళ్లు కూడా ఉందని వెల్లడించారు. ఆస్పత్రిలోని రోగులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధన్‌బాద్ డీఎస్పీ అర్విండ్ కుమార్ బిన్హా

## రాష్ట్రంలో 60 లక్షల మంది
# రైతులకు రైతుబంధు

**మొదటి పేజీ తరువాయి..**
రాయితీలు యూనిట్లకుకల్పిస్తున్నామన్నారు. టెక్నాలజీ విషయంలో ఇండియా ఇంకా వెనుకబడి ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇన్నోవేషన్ లో తెలంగాణ ముందు వరుసలో ఉన్నదని చెప్పారు. 'ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను నాలుగేళ్లలో నిర్మించామని, లక్ష కిలోమీటర్ల పైప్‌లైన్‌వేసి మిషన్ భగీరథ ద్వారా కోటి ఇళ్లకు మంచినీరు అందిస్తున్నామని చెప్పారు. రూరల్ ఏరియాలకు ఐటీని విస్తరించడంతో పాటు రైతులకు ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటికీ ఫైబర్ కనెక్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టినట్లు కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్రం నుంచి ఐటీ ఎగుమతులు రూ.లక్షా 18 వేల కోట్లకు పెరిగాయని చెప్పారు. అయితే టెక్నాలజీ పరంగా భారత్ ఇంకా వెనుకబడి ఉన్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. జనాభాకు తగ్గట్టుగా అభివృద్ధి సాధించడంలో చైనా ఆదర్శమని చెప్పారు. ఇన్నోవేషన్ రంగంలో తెలంగాణ ముందు వరుసలో ఉన్నదని తెలిపారు. టెక్నాలజీ ఫర్ ఇంపాక్ట్ పేరుతో స్యాండ్ బాక్స్ సంస్థ ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యాక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే బిగాల గణెశ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే జిల్లా కేంద్రంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు నిరసన సెగలు తగిలాయి. కంటేశ్వర్ చౌరస్తాలో మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌ను కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నేతలు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ గడుగు రోహిత్ ఆధ్వర్యంలో కేటీఆర్ వాహనాల ఎదుట నిరసనకు దిగారు. పోలీసుల రక్షణ వలయాన్ని దాటుకుని వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ముందస్తుగానే ప్రతిపక్ష, విద్యార్థి, ప్రజాసంఘాల నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాసేపటి క్రితమే హెలికాప్టర్‌లో జిల్లా కేంద్రానికి చేరుకుని కేటీఆర్... న్యూ కలెక్టరేట్ మైదానం నుంచి రోడ్డు ద్వారా భూమా కన్వెన్షన్‌కు చేరుకున్నారు.



## శరవేగంగా వరంగల్ సూపర్
# స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి..**
ఇలాంటి విమర్శలే వచ్చాయని.. కానీ ప్రాజెక్ట్ పూర్తయ్యాక వాళ్లే నోరెళ్లబెట్టారని అన్నారు. వరంగల్‌లో హెల్త్ సిటీ నిర్మాణం పూర్తయితే అవయవమార్పిడి చికిత్స కూడా అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఎంబీబీఎస్ సీట్లలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని గుర్తు చేశారు.
త్వరలోనే వైద్యకళాశాలలకు ప్రొఫెసర్లను నియమిస్తామని అన్నారు. ఈ యేడాది 9 మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వస్తాయన్నారు. పల్లె దవాఖానాలతో ఆర్ఎంపీలు, నకిలీ వైద్యుల దందాకు బ్రేక్ పెడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కూలిన రెండు యుద్ధవిమానాలు

**మొదటి పేజీ తరువాయి..**
నుంచి గాల్లోకి ఎగిరిన సుఖోయ్–30, మిరాజ్



2000 విమానాలు కాసేపటికే మెరెనా ప్రాంతంలో కూలిపోయాయి. కాగా రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లో వాయుసేనకు చెందిన యుద్ధ విమానం కూలిపోయింది. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లకు స్వల్పగాయాలయ్యాయి. భారత వైమానిక దళానికి చెందిన రెండు యుద్ధ విమానాలు శనివారం మధ్యప్రదేశ్‌లోని మొరెనా పట్టణ సమీపంలో కూలిపోయాయి. సుఖోయ్–30, మిరాజ్ 2000 విమానాలు కూలిపోయాయి, యుద్ధ విమానాలు కూలిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించామని రక్షణశాఖ అధికార వర్గాలు తెలిపాయి. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన రెండు ఫైటర్ జెట్ విమానాలు కూలిన ఘటనపై విచారణకు ఆదేశించారు. గ్వాలియర్ ఎయిర్ బేస్ నుంచి విన్యాసాలు సాగుతుండగా రెండు ఫైర్ జెట్ విమానాలు కూలిపోయాయని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. శనివారం తెల్లవారుజామున 5.30 గంటలకు రెండు జెట్ విమానాలు కూలాయని మోరీనా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్రమాదం నుంచి పైలట్‌లు సురక్షితంగా బయటపడ్డారని, వారికి స్వల్ప గాయాలయ్యాయని కలెక్టర్ చెప్పారు. రాజస్థాన్ రాష్ట్రంలోని భరత్‌పూర్‌లో శనివారం చార్టర్డ్ విమానం కుప్ప కూలిపోయింది.
సాంకేతిక లోపం కారణంగానే చార్టర్డ్ విమానం కూలిందని అనుమాని స్తున్నారు. విమానం కూలిన సంఘటనస్థలానికి అధికారులు, పోలీసులు హుటాహుటిన తరలివచ్చారు. విమానం కూలిన ప్రాంతంలో సహాయ పునరావాస పనులు చేపట్టామని జిల్లా కలెక్టర్ అలోక్ రంజన్ చెప్పారు.

# డిజిపి కార్యాలయ ముట్టడికి బిజెవైఎం యత్నం

**మొదటి పేజీ తరువాయి..**
బీజేవైఎం నేతలను పోలీసులు తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఇదిలావుంటే డీజీపీ కార్యాలయం ముట్టడిలో బీజేవైఎం నేతలు, కార్యకర్తలు తీవ్రంగా గాయపడటంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్పందించారు. పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయమైన డిమాండ్ల కోసం ఆందోళన చేస్తే అమానుషంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించిన ఆయన కేసీఆర్ సర్కారుకు పోయే కాలం వచ్చిందని అన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు మద్దతుగా ఆందోళన చేపట్టిన వారి పట్ల పోలీసులు రాక్షసంగా వ్యవహించారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే పోలీసుల కారణంగా తీవ్రంగా గాయపడ్డ బీజేవైఎం స్టేట్ ప్రెసిడెంట్ భాను ప్రకాశ్ కు ఐసీయూలో ట్రీట్మెంట్ అందిస్తున్నారు. కరీంనగర్ పర్యటనలో ఉన్న బండి సంజయ్ కు విషయం తెలియడంతో ఫోన్ చేసి అతని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించడం చేతగాని కేసీఆర్ .. సర్కారును ప్రశ్నించే వాళ్లను అణిచి వేయడానికి ప్రయత్నిస్తున్నారని బండి మండిపడ్డారు. కేసీఆర్‌కు నిరుద్యోగుల ఉసురు తగులుతుందని అన్నారు.

# తెలంగాణ ఆర్టీసీ వినూత్న ప్రయోగం

**మొదటి పేజీ తరువాయి..**
వెళ్తోంది.అందులో భాగంగానే ప్రయాణికుల ప్రయాణం వినోదాత్మకంగా, సంతోషంగా కొనసాగేందుకు బస్సుల్లో 'టీఎస్‌ఆర్టీసీ రేడియో'ను ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. దానిపై పూర్తిస్థాయిలో కసరత్తు చేసిన తర్వాత.. లైట్ ప్రాజెక్టుగా హైదరాబాద్ సిటీలోని 9 ఆర్డీనరీ, మెట్రో బస్సుల్లో ఈ రేడి యోను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో కూకట్‌పల్లి డిపో బస్సులో ఈ రేడియోను టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ శనివారం ప్రారంభించారు. అనంతరం రేడియో పనితీరును పరిశీలించారు. రేడియో ఏర్పాటు, అది పనిచేస్తున్న విధానం, సౌండ్, తదితర విషయాల గురించి టీఎస్‌ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీవీ మునిశేఖర్, కూకట్‌పల్లి డిపో మేనేజర్ ఇషాక్ బిన్ మహ్మద్, మెకానికల్ సూపరింటెండెంట్ జయరాం, ఎలక్ట్రిషియన్ కేవీఎస్ రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. పైలైట్ ప్రాజెక్టుగా 9 సిటీ బస్సుల్లో ఏర్పాటు చేసిన టీఎస్‌ఆర్టీసీ రేడియో ప్రయాణీకులను అలరించనుందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప్పల్– సికింద్రాబాద్, దిల్‌సుఖ్‌నగర్ –సికింద్రాబాద్, గచ్చిబౌలి – మెహిదిపట్నం, సికింద్రాబాద్ – పటాన్‌చెరువు, కూకట్‌పల్లి –శంకర్‌పల్లి, కొండాపూర్ – సికింద్రాబాద్, కోఠి – పటాన్‌చెరువు, ఇబ్రహింపట్నం – జేబీఎస్ మార్గాల్లో నడిచే బస్సుల్లో ఈ రేడియోను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయా బస్సుల్లో శనివారం నుంచే రేడియో సేవలు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఈ రేడియోలో మంచి పాటలతో పాటు ప్రజా రవాణా వ్యవస్థ ప్రాముఖ్యతను, టీఎస్‌ఆర్టీసీ అందిస్తోన్న సేవలను ప్రయాణికులకు వివరిస్తున్నామని పేర్కొన్నారు. మానవ సంబంధాల ప్రాముఖ్యత, నైతిక విలువలను పెంపొందించే నీతి కథలను ఈ రేడియోలో అందుబాటులో ఉంచామని వివరించారు.

### ధన్వంతరి ఆలయంలో ఘనంగా
## సూర్యనారాయణుని కళ్యాణ వేడుకలు

**జగిత్యాల జనవరి 28 (ప్రజామంటలు):** స్థానిక చింతకుంట చెరువు సమీపం లోని శ్రీసూర్యనారాయణ, ధనలక్ష్మి సహిత, ధన్వంతరి దేవాలయంలో రథసప్తమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య భగవానుని కళ్యాణం, గౌరీ సహిత సూర్య వ్రతం,



అంగరంగ వైభంగా జరిగింది. 500 మంది మహిళలు ఈ వ్రతం మరియు కళ్యాణంలో పాల్గొన్నారు. కళ్యాణం, వ్రతం, అనంతరం, నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజు, శరత్ బాబు, విష్ణు, నేరెళ్ల శ్రీనాథ్ బృందం ఈ కార్యక్రమం నిర్వహించింది. ఈనాటి కార్యక్రమంలో డాక్టర్ రాజన్న, పాల్తేపు శంకర్, గట్టు రాజేందర్, తవుటు రామచంద్రం, పాల్తేపు అరుణ, చిటికేశ్వరపు శ్రీదేవి, నార్ల రజని తదితరులు పాల్గొన్నారు.

### గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పొంది
## గవర్నర్ పైనే అనుచిత వ్యాఖ్యలా ?

**మండలం బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు తీగల రాజు**

**భీమదేవరపల్లి జనవరి 28 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రథమ మహిళ, రాష్ట్ర గవర్నర్ తమిళసై పైన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను



ఖండిస్తూ, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తీగల రాజు అన్నారు. అగ్ర వర్ణ అహంకారంతో అనుచిత వ్యాఖ్యలు చేసి కౌశిక్ రెడ్డి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పొంది తల్లి సమానురాలైన గవర్నర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం అయన వక్రబుద్ధికి అద్దం పడుతోందన్నారు.

## కష్టాల్లో తోడుగా నిలుస్తున్న జేస్ఆర్

**ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన జేస్ఆర్**

**భీమదేవరపల్లి జనవరి 28 (ప్రజామంటలు):** మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన రాజన్ బీ అనే యువతి జీవితంపై విరక్తి చెంది మనస్థాపంతో ఆత్మహత్యకి



యత్నించగా స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, ఆత్మస్థైర్యంతో ఉండాలని భరోసా కల్పించారు. జేఎస్ఆర్ వెంట ఊసకోయిల ప్రకాష్, నేతుల చంద్రమోహన్, బీజేపీ నాయకులు ఉన్నారు.



జనగామ జిల్లా అసుపత్రిలో శనివారం సదరం క్యాంపు. కంటిచూపు లోపం ఉన్న 30 మందికి పరీక్ష చేసి అర్హులైన సదరం సర్టిఫికేట్ ఇచ్చారు. పాల్గొన్న డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ కల్పన, డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు.

# రథ సప్తమికి పోటెత్తిన భక్తులు

**రామ కిష్టయ్య సంగన భట్ల**

**ధర్మపురి జనవరి 28 (ప్రజామంటలు):** గోదావరీ తీరస్థ ప్రాచీన పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో మాఘ శుద్ధ సప్తమి సకల చరాచర జీవరాసులు ప్రాణ ప్రదాతయైన సూర్య భగవా నుని జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం సుదూర ప్రాంతాలనుండి ప్రైవేటు వాహనాలలో భక్తులు తరలి వచ్చారు. "సూర్య జయంతిగా, రథ సప్తమి"గా పేరెన్నిక గన్న ఈరోజు సూర్య రథాలు మళ్ళుతాయని, అవి ఉత్తర గతిని సూచిస్తాయని, ఈదినం సూర్య గ్రహణ తుల్యమైన పుణ్యకాలమని భావిస్తారు. అశ్విని నక్షత్రయోగాన కలిసి వచ్చిన దినాన భక్తులు సూర్యోదయానికి పూర్వమే స్నానాదులు ఆచరించి, దాన ధర్మాదులు సూర్యోదయా నంతరం చేయాలనే సంకల్పంతో సుదూర ప్రాంతాల నుండి ఉద యాత్పూర్వమే క్షేత్రానికి చేరుకున్నారు. నవ గ్రహాలలో సూర్యపూజ ప్రధానమై నందున, అట్టి సూర్యుని కొలుచుట ఏడాదికోసారి మాత్రమే, రథ సప్తమినాడే కావడంతో, దక్షిణాభిముఖంగా ప్రవహిస్తూ విశేష మహిమాన్వితమైన గోదావరిలో శనివారం భక్తులు, యాత్రికులు, స్థానికులు ఉష:కాల సమయంలో పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు. ధ్యాన, జప, సంకల్ప, పితృదేవత లకు పిండప్రదానాది క్రతువులను నిర్వహించు కున్నారు. భక్తులు దాన ధర్మాలను ఆచరించారు. గోదావరి పురోహి తులచే అర్ఘ్య ప్రదాన, సంకల్పాదులను చెప్పించుకుని, గోదావరి మాతను అర్చించారు. సువాసినులు వాయినా లను ముత్తయిదువలకు సమర్పించు కున్నారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో పవిత్ర జలాలను తెచ్చి, స్థానిక దేవాలయాల మూల విరాట్టులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటే శ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజ, ప్రసన్నాంజనేయ,



శ్రీరామలింగేశ్వరాది ఆలయాలలో ప్రత్యేక ప్రాతఃకాల అర్చ నలు, పూజలు, అభిషేకాలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు దైవ దర్శనాలు చేసుకున్నారు. దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ సభ్యుల పర్యవేక్షణలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, పౌరోహితులు, ఆలయాల అర్చకులు పంచోపనిషత్ యుక్త వేదోక్త సాంప్రదాయసిద్ధ పూజలను నిర్వహించారు.

### పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు
## రియంబర్స్మెంట్‌లు విడుదల చేయాలి

**ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి**

**జగిత్యాల జనవరి 28 (ప్రజామంటలు):** ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం ముందు ఎఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కశిరెడ్డి మణికంఠ రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎఐఎస్ఎఫ్ వ్యతిరేకిస్తూ ఉందని కేంద్ర ప్రభుత్వం 10% రాష్ట్ర ప్రభుత్వాలు 30% ఈ బడ్జెట్లో విద్యా రంగానికి నిధులు కేటాయించాలని పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా మెస్ మరియు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని అదే విధంగా గత 3 సంవత్సరాల నుండి స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అని మండిపడ్డారు. ఎఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని గురుకులాలకు గూడూలు నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం లేదని అదేవిధంగా విద్యా పర్యవేక్షణ కరువైందని రెగ్యులర్ ఎంఈఓ లు లేరని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం లేదని దుయ్య బట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు ఏర్పాటు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తు కేజీ



నుండి పీజీ ఉచిత విద్య అమలు ఎక్కడ కూడా అమలు కావడం లేదని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని యెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, సహాయ కార్యదర్శి వంశీ, పవన్ నాయకులు రాహుల్, రాజేష్, సుకుమార్, మనోజ్, సులేమాన్, రఘు, చంద్రశేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బదిలీలను రద్దు చేయాలి

**యు.ఎస్.పి.సి డిమాండ్**

**జనగామ జనవరి 28 (ప్రజామంటలు):** ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు పదోన్నతులపై ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేస్తూ పారదర్శకంగా జరుపుతామని ఒకవైపు ప్రకటిస్తూ, మరోవైపు దొడ్డిదారిన బదిలీలను చేపట్టడం దుర్మార్గమని యు.ఎస్.పి.సి స్టీరింగ్ కమిటీ నాయకులు చంద్రశేఖర రావు, లక్ష్మయ్య, రామ్ రెడ్డి విమర్శించారు. జనగామ జిల్లా కేంద్రంలో ప్రిస్టన్ పాఠశాలలో జరుగుతున్న ప్రమోషన్ ఉపాధ్యాయుల సర్వీస్ వెరిఫికేషన్ కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి, శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం మీద నమ్మకం కలిగేలా కౌన్సిలింగ్ విధానాన్ని కొనసాగిస్తూ పైరవీ బదిలీలను అడ్డుకట్ట వేయాలని కోరారు. రాజకీయ పలుకుబడి, డబ్బులు గలవారు దొడ్డి దారిన బదిలీలు తీసుకోవడం ద్వారా న్యాయంగా రావలసిన బదిలీలు రాకుండా ఉపాధ్యాయులు నష్టపోతున్నారని విమర్శించారు. స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ.... ప్రభుత్వం తీరు నోటితో నవ్వి, నొసటితో వెక్కిరించినట్టుగా ఉందని అక్రమ, పైరవి బదిలీలను వెంటనే రద్దు చేయాలని, కౌన్సిలింగ్ ద్వారా అందరికీ న్యాయం చేసేలా చూడాలని, సీనియారిటీ లిస్టుల తయారీలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్




ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి నాగుల రాజు, డిటిఎఫ్ నాయకుడు చుక్కయ్య, నాయకులు సుధీర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సత్తయ్య, యాదయ్య, అంకుశావళి, పర్ష, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో వ్యవసాయానికి 24 గంటల
## నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

**జనగామ జనవరి 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో అస్తవ్యస్తంగా వ్యవసాయ విద్యుత్ సరఫరా వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా నిరంతరం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ తరపున ఒక ప్రకటన విడుదల చేసి భూక్య చందు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తుందని, ఈ వ్యవసాయ సీజన్‌లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు 12:00 గంటలు విద్యుత్ సరఫరా చేసి గత నాలుగు రోజులుగా విద్యుత్



సరఫరా అస్తవ్యస్తంగా తయారైంది అని అన్నారు. జనగామ జిల్లాలో ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు వైరస్, తెగుళ్లు వల్లన పంటలు దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో రబీ సీజన్లో అధిక విస్తీర్ణంలో మొక్కజొన్న, వరి పంటలు వేశారని, వీటికి తోడు మిర్చి పంట ఉందని అధిక సాగు నీరు అవసరం ఉన్న నేపథ్యంలో కరెంట్ సరఫరా రైతులకు, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కోతలు విధించడంతో పాటు రాత్రి సరఫరా చేయడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని రైతులకు, వ్యవసాయంకు అవసరమైన విద్యుత్ సరఫరా నిరంతరం పగటి పూట సరఫరా చేయాలని కోరారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా సబ్ స్టేషన్ ఎదుట డిఇ, ఎస్ఇ, కార్యాలయాల ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## నేడు హమాలీ బస్తీలో కోహెన్స్ ఫ్రీ మెడికల్ క్యాంపు

**సికింద్రాబాద్ జనవరి 28 (ప్రజామంటలు):** కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) సహకారంతో ఈనెల 29 ఆదివారం పద్మారావునగర్ హమాలీబస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెగా వైద్య, ఔషధ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ కు చెందిన జనరల్ ఫిజిషియన్, పిల్లల వైద్య నిపుణులు, గైనకాలజీ, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు ఈసందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా ఇవ్వనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు హెల్త్ క్యాంపు కొనసాగు తుందన్నారు. ఈ అవకాశాన్ని పద్మారావునగర్, హమాలీబస్తీ పరిసరాల ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## అమ్మ హృదయం

**( కవిత )**



మోడుబారిన అమ్మల హృదయాలను
సస్యశ్యామలంగా మార్చడానికి అవని పైకి
వచ్చిన
జలజల పారే గంగోత్రివి..!

కారు చీకట్లో అలమటిస్తున్న అమ్మల జీవితాల్లో
వెలుగు నింపడానికి వచ్చిన నిండు జాబిలివి..!
అమ్మల కన్నీటిని తుడవడానికి
దివి నుండి భువికి దిగివచ్చిన అపర కనకదుర్గవి..!

మబ్బు పట్టిన మానవతను దారిలోకితీసుకొచ్చే ఝాన్సీ రుద్రమదేవివి..!
జీవం కోల్పోయి ఆకలితో అంటుకు పోయిన
ఎండిన డొక్కలతో ఆకలితో అలమటిస్తున్న
అమ్మలకు దివి నుండి భువికి దిగివచ్చిన అన్నపూర్ణ దేవివి..!

బాలికలకు సరైన వాతావరణం కల్పించుదాం
వారిని బాగా చదువుకోనిద్దాం.
ముందుకు వెళ్లేందుకు అన్ని అవరోధాలనూ తొలగిద్దాం.

రచన:
మంజుల పత్తిపాటి (కవయిత్రి )
డైరెక్టర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆలేర్.
అధ్యక్షురాలు, బ్రాహ్మణ సేవా వాహిని
యాదాద్రి భువనగిరి జిల్లా.

### అభయాంజనేయ స్వామి
## దేవాలయానికి 10 వేల విరాళం

**రాయికల్ జనవరి 28 (ప్రజామంటలు):** రాయికల్ మండలం సింగర్రావుపేట గ్రామంలో పునర్నిర్మాణం జరుగుతున్న



అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని తన వంతు విరాళంగా 10 వేల రూపాయలు సమర్పించిన బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్ మోహన్. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామచంద్రరావు, గ్రామ పెద్దలు బత్తుల మహదేవ్, పుప్పాల గంగాధర్, గ్రామ బిజెపి కార్యకర్తలు లక్ష్మణ్ కుమార్, కోరె రమేష్, జాల గంగారాం, మూడపెల్లి వేణు, సింగిరెడ్డి రాజేందర్, డాక్టర్ శ్రీనివాస్, రాజారెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయానికి సంబంధించిన
## విద్యుత్ సమయాన్ని ప్రకటించాలి

**రాయికల్ జనవరి 28 (ప్రజామంటలు):** మండలంలోని ఇటిక్యాల గ్రామంలో వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సమయాన్ని ప్రకటించాలని కోరుతూ గ్రామ రైతులు సబ్ స్టేషన్ ముందు జాతీయ



రహదారి పైన సుమారు గంట పాటుగా నిరసన చేపట్టారు. రైతులు మాట్లాడుతూ.... వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సమయానికి కేటాయించకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నామని ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితిలో రైతులం ఉన్నామని.. సమయానికి కరెంటు ఇవ్వాలని కోరుతూ వడ్డలింగాపూర్ ఏఈ కి వినతి పత్రం ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రాష్ట్ర వైద్యశాఖ మంత్రి హరీష్ రావును శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు.

రామగుండం కమీషనరేట్ పోలీస్ బాస్ కమిషనర్‌గా బాధ్యతల స్వీకరించిన రమా రాజేశ్వరి



# గాంధీ మార్గంలో సమస్యలపై పోరాడాలి!

మరో రెండు రోజుల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. అనేకానేక సమస్యలు దేశం ఎదుర్కొంటోంది. ఇదే క్రమంలో కొన్ని రాష్ట్రాల ఎన్నికలు కూడా రాబోతున్నాయి. ఈ క్రమంలో సమస్యలను విపక్షాలు ఎదుర్కొని పార్లమెంటులో నిలదీస్తాయా లేక ఎప్పటి లాగానే... గందరగోళంతో తమరాజకీయ ఎత్తుగడలు ఫలించాయన్న ధోరణిలో ముందుకు సాగుతాయా అన్నది చూడాలి. శీతాకాల సమావేశాల్లో విపక్షాలు ప్రభుత్వ ఎత్తుగడలో పడి.. అసలు సమస్యలపై చర్చించే అవకాశాలను చేజార్చు కున్నాయి. నిజానికి సమస్యలను ఏదో ఒక నిబంధన కింద తీసుకుని చర్చించాలన్న ధ్యాస విపక్షాల్లో కానరావడం లేదు. ఐక్యంగా పోరాటాలకు ముందుకు రాకపోవడం అధికార బిజెపికి కలసి వస్తోంది. ఇలాంటి సమస్యలను గట్టిగా ఎదరించాల్సి ఉంటుంది. అందుకు విపక్ష పార్టీలు ఐక్యత ప్రదర్శించాలి. ఈ ఒక్క సమస్య మాత్రమే గాకుండా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఓ పద్దతి ప్రకారం ఎదుర్కోవాలి. గందరగోళం సృష్టించడమే విజయమని అనుకుంటే బిజెపి కూడా అదే కోరుకుంటుందని గమనించాలి. నిత్యం గాంధీ సూత్రాలను వల్లిస్తున్న అధికార విపక్షాలు మహాత్ముడి అడుగు జాడల్లో నడవడం లేదు. ఆయన ప్రవచించిన గ్రామీణ ఆర్థికభారాన్ని విస్మరించారు. పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ముందు ధర్నా చేస్తున్న విపక్షాలు సమస్యలపై పార్లమెంటులో గట్టిగా నిలదీయడం లేదు. ఏదో ఒక సమస్యను పార్లమెంట్ సమయాన్ని వృధా చేయకుండా ఒక్కో నిబంధన కింద ఒక్కో సమస్యను చర్చించవచ్చు. గాంధీ వర్ధంతి మరుసటి రోజు అంటే మంగళవారం జనవరి 31నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాబోతు న్నాయి. ఈ సమావేశాల్లో గాంధీమహాత్ముడిని స్మరించుకుంటూ ముందుకు సాగాలన్న సంకల్పం తీసుకోవాలి. ఆయన జీవితం, పోరాటం ఆదర్శంగా సమస్యలపై పోరాడాలి. ఏటా గాంధీ వర్ధంత ,జయంతి సందర్భంగా నివాళి అర్పించి మొక్కులు తీర్చుకుంటున్న నేతలు దేశ,రాష్ట్ర అభివృద్ధిలో మాత్రం గాంధీ మార్గం అనుసరించడం లేదు. నేటికీ గ్రామాల స్వయం సమృద్ధి సాధ్యం కాకపోవడానికి పాలకుల విధానాలే కారణం. గ్రామాలను సర్వతోముఖాభివృద్ధికి పాటుపడి ,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టడంలో లేదా బలోపేతం చేయడం ఇంకా నినాదాలతోనే సరిపుచ్చుతున్నారు. అభివృద్ధి అన్నది నినాదంగా మిగిలి పోరాదు. గ్రామలను అభివృద్ధి చేస్తూ మౌళిక సదుపాయాల కల్పనలో ఖచ్చింతంగా ఓ విధాన నిర్ణయంగా సాగాలి. అప్పుడే గాంధీ మార్గంలో నడుస్తున్నామని చెప్పుకోవచ్చు. ఆయనకు నిజమైన నివాళి అర్పిస్తు న్నామని చెప్పుకుంటున్న వారు ఇందుకు తగిన విధంగా అడుగులు వేస్తున్నామా అన్నది ఆలోచించాలి. కేవలం గాంధీని స్మరించడంతో ఆశయాలు నెరవేరవు. మహాత్ముడి ఆశయాలు నెరవేరాలంటే ప్రవచించిన సిద్దాంతాలను కొంతయినా నెరవేర్చేందుకు యత్నించాలి. అధికారం ఉన్నా..నిధులు సమకూరుతున్నా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎందుకు మార్చలేకపోతున్నామో అన్నది నేటి పాలకులు ఆలోచించాలి. గాంధీజీ చెప్పిన చాలా విషయాలు నేటి ఉద్యమాలకు, ప్రభుత్వాలకు, దేశాలకు



ఎజెండాలవుతున్నాయి. ప్రపంచానికి మహాత్మా గాంధీ శాంతి మార్గాన్ని చూపడమే కాకుండా గొప్ప ఆధ్యాత్మిక సంపదను వారసత్వంగా అందిం చారు. గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా మార్గంలో నడిపించిన తీరుతోనే ఆయనపై నేటికీ పరిశోధనలు కొనసాగుతున్నాయి. అనేక దేశాలు ఆయన చూపిన మార్గంలో పయనించే ప్రయత్నాలు చేస్తున్నాయి. సామాజిక కార్యకర్త అన్నా హజారే కూడా గాంధీ చూపిన అహింసా మార్గంలోనే ముందుకు సాగి దేశంలో కదలిక తీసుకుని వచ్చారు. గాంధీ తర్వాత అవినీతి గురించి, రాజకీయాల్లో మార్పు వంటి అంశాలు జాతీయ అజెండా అయ్యాయి. అవినీతికి వ్యతిరేకంగా రాలేగాంవ్ సిద్దీలో ఉండే హజారే యావత్ దేశాన్ని కదలించాడు. ఉద్యమాలు చేసే వారికి తరతమ బేధాలు లేకుండా ఉద్యమంలోకి వచ్చే స్ఫూర్తికి గాంధీనే పునాది అని గుర్తించాలి. ఈ దశలో మన గడ్డమీద పుట్టిన మన మహాత్ముడిని, ఆయన ఆశయాలను విస్మరించడం సరికాదు. పాలకులు తమ దృష్టిలో ఒకింత గాంధీ మార్గంపై దృష్టి సారిస్తే పల్లెలు, పట్టణాలు, రాష్ట్రం, దేశం బాగుపడగలదు. చిత్తశుద్ధి ఉంటే ఎంతటి కఠిన పరీక్షలయినా ఎదుర్కోవచ్చని గాంధీజీ నిరూపించారు. కొందరు అక్కడక్కడా తమ పాలనలో కొంత చిత్తశుద్ధిని ప్రదర్శించినా..దేశం మొత్తంగా ఈ ఆలోచన రావాలి. గాంధీ మార్గంలో గ్రామాలను అభివృద్ధి చేయాలి. అహింసతో ప్రజలను ముందుకు తీసుకుని వెళ్లాలి. ప్రజలే తమ అధికారానికి కారకులు కనుక వారికి మేలు చేయాలన్న సంకల్పం తో ముందుకు సాగాలి. నేటి రాజకీయ నాయకులు బాపూను తలచి దండలు వేయడం తప్ప ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు. అలా కాకుండా పార్లమెంట్ వేదికగా ప్రతిన బూనాలి. ఈ దేశం ఎంతో ప్రగతి సాధించడానికి అవకాశం ఉన్నా స్వార్థ రాజకీయాల కారణంగా ముందుకు సాగలేకపోయాం. స్వాంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా దరిద్ర నారాయణులగానే అనేకులు మిగిలారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం తప్ప దేశాన్ని గురించి ఆలోచన చేయని నేతలు ఇవాళ రాజ్యమేలు తున్నారు. అప్పనంగా సంపాదించడం, అధికారం వెలగబెట్టడం అలవాటుగా చేసుకు న్నారు. శాంతియుత మార్గంలో దేశాన్ని కదిలించాలి. ప్రజల సమస్యలను ఎజెండా చేసుకుని ముందుకు సాగాలిన పార్లమెంట్ ఆధునిక దేవాలయం అంటున్న నేతలు అక్కడే తేల్చుకోవాలి. పాలకుల దుర్నీతిని ఎండగట్టే ధైర్యంతో ముందుకు సాగాలి. ఈ బడ్జెట్ సమావేశాల్లో కనీసం కొన్ఇ మంచి పనులను అయినా ప్రారంభించాలి. ప్రభుత్వం మెడలు వంచి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చకు పట్టుబట్టాలి. అప్పుడే విపక్షాలన కూడా ప్రజలు నమ్ముతారు. గందరగోళంతో సమావేశాలను ముగిస్తే ఎవరూ నమ్మరి గుర్తించాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## నాగభూషణమ్మ గురువు

తడుకుపేట నుండి నాన్నమ్మ వచ్చాక మా వీధిలో పిల్లలకు కథల పిచ్చి వచ్చింది. మా నాన్నమ్మ పేరు నాగభూషిణి. ఆదివారం వచ్చిందంటే మధ్యాహ్నం వేళలో'నాగభూషిణి అవ్వ' ఇంటికి వెళ్తున్నాం అంటూ వీధిలో పిల్లలు మా ఇంటికి వచ్చేవారు. అందరూ మూడు ,నాలుగు, ఐదు తరగతి చదువుతున్న పిల్లలు. మా తమ్ముడు ప్రమోద్ ఐదవ తరగతి చదువుతున్నాడు. వాడికి సెల్ ఫోన్ అంటే ప్రాణం. ఆదివారం వచ్చిందంటే



పూర్తిగా సెల్ ఫోన్ నందు వీడియో గేమ్స్ ఆడటం తప్ప వేరే పని చేసేవాడు కాదు. ప్రమోద్ ఈ మధ్య సెల్ ఫోన్ తాకడం లేదు.

"అదేమిటి ప్రమోద్ ఈ మధ్య సెల్ ఫోన్ తాకడం లేదు "అడిగాను.

"సెల్ ఫోన్ ఆడినవారు నా దగ్గరకు వచ్చి కథలు వినక్కర్లేదు అంటూ నాన్నమ్మా కండిషన్ పెట్టారు. నాన్నమ్మ కథలు భలే చెబుతుంది అక్కా."అన్నాడు.

తొమ్మిదవతరగతి చదువుతున్న నేను ఒక ఆదివారం నాగదినుండి బయటకు వచ్చి బామ్మ చెప్పిన నీతి కథ విని ఆశ్చర్య పోయాను ."కథ కొత్తగా వుంది.ఎందులో చదివినది నాన్నమ్మా." అడిగాను.

"నేను చదువుకోని దాన్ని.మా తాతయ్య నాకు చెప్పిన కథలను చెబుతూ అప్పుడప్పుడు నేను సొంతంగా ఊహించి చెప్పేదాన్ని.ఇది నా సొంత కథ." అంది

" ఏమిటీ సొంతంగా చెప్పిన కథా ...చాలాబాగుంది నాన్నమ్మా. "

***

మా బడిలో మా తొమ్మిదవతరగతికి వెంకటరమణ మాష్టారు తెలుగు పాఠం చెప్పడానికి వస్తుంటారు. వెంకటరమణ మాస్టారు కథలు వ్రాస్తుం టారు. అప్పుడప్పుడు ఆ మాష్టారు వ్రాసిన పిల్లల కథలు పత్రికలలో వస్తుంటుంది.

మధ్యాహ్నం భోజనం అయ్యాక మాస్టారు దగ్గరకు వెళ్లి " కథలు ఎలా వ్రాయాలి మాస్టారు "అనడిగాను

"సహజా, ఇంతవరకు ఎవరూ అడగలేదు. ఇలాంటి ప్రశ్న వేసిన మొదటి స్టూడెంట్ నీవే "అంటూ కథలు వ్రాసే పద్ధతి , తపాలా ద్వారా ఎలా పంపాలి ,ఇంటర్ నెట్ ద్వారా ఎలా పంపాలి అన్న విషయములన్నీ పూసగుచ్చినట్లు నాకు అర్థమయ్యేలా చెప్పారు.

ఆ తరువాత వెంకటరమణ మాస్టారు చెప్పిన విధంగా నాన్నమ్మ చెప్పిన ఆ కథను ఒక పత్రికకు పంపాను.

***

స్వీట్స్ పాకెట్ తో వేగంగా ఇంటివైపు వస్తున్న నాన్నమ్మను చూస్తూ " డెబ్భైయేండ్ల వయసుదాటిన అత్తయ్యలో ఇంతటి ఉత్సాహం,సంతోషం ఎన్నడూ చూడలేదు సహజా. "అంది మా అమ్మ.

"సహజా, నేను పిల్లలకు చెప్పిన కథను పత్రికవారు నిర్వహించిన బాలల కథలపోటీకి నా పేరుమీద నీవు పంపితే నాకు బహుమతి ఇవ్వడంతో పాటు నాఫోటోతో పాటు పత్రికలో ... ఊహించని సంఘ టన ... నీకేం కావాలన్న ఇస్తాను." అంటూ మరలా పత్రికలోని ఫోటోను చూడసాగింది.

"తప్పకుండా ఇస్తావా, మాటయివ్వు నాన్నమ్మా " అంటూ చేయి చూపించాను.

" నా వల్ల వీలయింది అయితే తప్పకుండా ఇస్తాను."అంటూ నా చేతిలో చేయి వేసింది.

"నీవు చదవడం, వ్రాయడం,ఆ తరువాత కంప్యూటరులో టైపు చేయడం నేర్చుకోవాలి. ఆ తరువాత నీ ఆలోచనలతో వచ్చిన కథలను నీవే టైపు చేసి పంపాలి. నేను నీకు అన్నీ నేర్పిస్తాను. నీవు తప్పకుండా మంచి రచయిత్రివి అవుతావన్న నమ్మకం నాకుంది. పత్రికలలో నీ కథలు చాలామంది చదువుతారు "

"ఈ వయసులో నేను చదువు నేర్చుకొని ..."

"చదువుకు వయసుతో సంబంధం లేదు చదువుమీద ఆశ కోరిక ఉంటే చాలు నాన్నమ్మా" అన్నాను.

నాన్నమ్మ అంగీకరించింది. అతి తక్కువ కాలంలో మా నాన్నమ్మ సొంతంగా టైపు చేసి కథలు పంపసాగింది .తరచుగా పత్రికలలో మానాన్నమ్మ కథలు వస్తోంది.మా నాన్నమ్మ నన్ను"గురువు గారు" అని ముద్దుగా పిలిస్తే, మా వీధిలోనివారు 'నాగభూషణమ్మ గురువు' అంటూ పిలువసాగారు.

**– ఓట్ర ప్రకాష్ రావు**
**తిరుత్తణి, 09787446026**

## తెలంగాణ విమోచన పోరాట యోధుడు చోళ లింగయ్య

### జనవరి 29... చోళ లింగయ్య వర్ధంతి

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఖాసిం రజ్వీ ఆధ్వర్యంలో రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించడానికి, నైజాం సర్కారు అంతానికి, హైదరాబాద్ రాజ్య, తెలంగాణ ప్రాంత విమోచోద్యమం నిర్వహించారు. ఎందరో ఎన్నో పోరాట రూపాలను నిర్వచించారు. ఎందరో ఎన్నో త్యాగాలు చేశారు. అలాంటి త్యాగమూర్తులలో చోళ లింగయ్య ఒకరు. నేతాజీ స్ఫూర్తితో, ఇండియన్ నేషనల్ ఆర్మీ లో పని చేస్తున్న లింగయ్య తన ఉద్యోగానికి తృణప్రాయంగా త్యజించి, ఆర్మీలో తనకున్న అనుభవంతో, సాయుధ పోరాటానికి తెర లేపి, రక్షణ దళాలను ఏర్పాటు చేశారు. హైదరాబాదు సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య చేసిన వీరోచిత పోరాటమే తెలంగాణ విమోచనోద్యమం.

భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించు కోలేక పోయారు. దేశమంతటా స్వాతంత్ర్యోత్సవాలతో ప్రజలు ఆనందంతో మునిగి తేలగా, నిజాం సంస్థాన ప్రజలు మాత్రం




నిరంకుశ బానిసత్వం నుండి స్వేచ్ఛా వాయువులు పీల్చ లేక పోయారు. నిజామ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రాజ్యాన్ని సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసిగొల్పాడు. నిజాం ఇచ్చిన స్వేచ్ఛ తో, ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపైబడి దోపిడి చేయడం, ఇండ్లు తగలబెట్టడం, మాన భంగాలు, లూటీలు లాంటి నానా అరాచకాలు సృష్టించారు. మతోన్మాద చర్యల కారణంగా ప్రజల నుండి బలవంతపు వసూలు చేసుకున్న సొమ్ముతో విలాసాలు, జల్సాలు, భోగభాగ్యాలు చేసుకొనేవారు. దీనితో రామానందతీర్థ నేతృత్వంలో ఆర్యసమాజ్ ఉద్యమాలు, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు ఉధృతమయ్యాయి. మొదట నల్గొండ జిల్లాలో ప్రారంభమైన ఉద్యమం శరవేగంగా నైజాం సంస్థానం అంతటా విస్తరించింది.

తెలంగాణ సాయుధ పోరాటంలో పురుషులు, స్త్రీలు, పిల్లలు అనే తేడాలు లేకుండా తుపాకులు, బడిసెలు పట్టి రజాకార్ల మూకలను తరిమి కొట్టారు. మహబూబ్ నగర్ జిల్లాలో అప్పంపల్లి, ఆదిలాబాదు జిల్లాలో నిర్మల్, సిర్పూర్, కరీంనగర్ జిల్లాలో మంథని, మహమ్మదాపూర్, నల్గొండ జిల్లాలో మల్లారెడ్డిగూడెం, నిజామాబాదు జిల్లా ఇందూరు, తదితర ప్రాంతాలలో పోరాటం పెద్దఎత్తున సాగింది. జమలాపురం కేశవరావు, లక్ష్మీ నరసయ్య, ఆరుట్ల కమలా దేవి, రావి నారాయణరెడ్డి, ధర్మభిక్షం, చంద్ర రాజేశ్వరరావు, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, షోయబ్ ఉల్లాఖాన్, మల్లు స్వరాజ్యం రాంజీగోండ్, విశ్వనాథ్ సూరి, దొడ్డి కొమరయ్య, బెల్లం నాగయ్య, కిషన్ తదితరులు తెలంగాణ విమోచనానికి కృషిచేశారు.

వీరందరి కృషి, దాశరథి, కాళోజీల కవితల స్ఫూర్తితో సామాన్య ప్రజలు సైతం ఊరుఊ రున, వాడవాడన నిజాం పాలనపై తిరగబడ్డారు. కర్రలు, బరిసెలు, గుత్పలు, కారం ముంతలు, చేతికి అందుబాటులో ఉందల్లా ఆయుధాలుగా మలుచుకొని పోరాడారు. తుపాకులను సంపాదించుకొని యుద్ధరంగం లోకి దిగారు. ఇలా వివిధ జిల్లాలలో తెలంగాణ విమోచన పోరాటాలు కొనసాగాయి. అందులో భాగంగానే మెదక్ పట్టణానికి చెందిన చోళ లింగయ్య ఇండియన్ నేషనల్ ఆర్మీలోని ఇంజనీర్ ఉద్యోగానికి రాజీనామా చేసి తనకున్న మిలటరీ పరిజ్ఞానంతో రజాకార్ల దాడులను తిప్పికొట్టడం కోసం రక్షణ దళాన్ని ఏర్పాటు చేశారు.

తెలంగాణ విమోచన పోరాట యోధునిగా పేరుపొందిన చోళ లింగయ్య జూన్ 13, 1913న మెదక్ పట్టణంలో జన్మించారు. పాఠశాల దశలోనే విద్యార్థి సంఘాలను ఏర్పాటు చేశారు. గాంధీ – నెహ్రూ చిత్రపటాలను అవిష్కరించి నందుకు పాఠశాల నుంచి బహిష్కృతులైనారు. 1942లో భారత వైమానిక దళంలో చేరారు. ఇండియన్ నేషనల్ ఆర్మీ ఎయిర్ ఫోర్స్ గ్రౌండ్‌లో పనిచేసిన చోళ లింగయ్య... సుభాష్ చంద్రబోస్ పిలుపును అందుకొని ఉద్యోగానికి రాజీనామా చేశారు. బోస్ ఆచూకీ లభ్యం కాని స్థితిలో ఆయన హైదరా బాదుకు వచ్చి తెలంగాణ విమోచన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1947, ఆగస్టు 15న మెదక్ పట్టణంలోని పటేల్ కుంటలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పిదప అరెస్ట్ వారెంట్ జారీ కావడంతో అజ్ఞాతంలోకి వెళ్ళారు. నిజాం సర్కారు లింగయ్యను 1947 సెప్టెంబరు 10న అరెస్ట్ చేసి 7 నెలల పాటు హైదరాబాదులోని చంచల్‌గూడ జైలులో ఉంచింది. విమోచన అనంతరం లింగయ్య హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులుగా, ఆలిండియా కాంగ్రెస్ డెలిగేట్‌గా, 1977లో మెదక్ జిల్లా పార్టీ కోశాధికారిగా పనిచేశారు. 2010 జనవరి 29న పోరాట యోధుడు లింగయ్య మరణించారు. చివరికి భారత ప్రభుత్వం సర్దార్ పటేల్ నేతృత్వంలో సైనిక చర్యతో నైజాం సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 18న భారత్ యూనియన్‌లో విలీనం చేసుకుంది.



**-ఆర్కె సంగనభట్ల**
**9440595494**

# ఉద్యమ వస్తువుగా ఉప్పును...

### మహాత్ముడి పోరాటానికి తలవంచిన బ్రిటిషర్లు

### గాంధీ వర్ధంతి సందర్భంగా ..

న్యూఢిల్లీ,జనవరి28: తాను నమ్మిన అహింసా సిద్దదాంతం కావచ్చు లేదా... ఉద్యమపంథా కావచ్చు...ఆచరించి బ్రిటిషు వారికి వ్యతిరేకంగా గాంధీ పోరాటం చేశారు. బ్రిటిషు వారిచేతనే భేష్ అనిం పించుకోవడమే గాకుండా వారిని గడగడలాడించిన మహానుభావుడు మన మహాత్మా గాంధీ. స్వాతంత్ర్యానంతరం జనవరి 30న గాంధీజీ హత్యకు గురయ్యారు. ఆయన మత్య దేశాన్నే కాదు ప్రపంచాన్ని కదిలించింది. ఆయన మార్గం నేటికీ ప్రపంచ దేశాలకు అనుసరణీయంగా మారింది. గాంధీ ప్రత్యేకత అంటే అదే. ఆయన తను చెప్పిన సిద్దాంతాన్ని ఆచరించారు గనుకనే అశేషమైన ప్రజల మద్దతు సాధించగలిగారు. దేశ ప్రజల ఆలోచన స్థితిని, వారి చైతన్యాన్ని గుర్తించి వారిని ఉద్యమంలోకి రప్పించాలో గ్రహించిన గాంధీ స్వాతంత్ర్యాన్ని సాధించగలిగారు. అందుకే ఆయన నాటి భారత సమాజాన్ని కదలిం చేందుకు చాలా చిన్నచిన్న విషయాలనే ఎంచుకున్నారు. అంతే కాదు ప్రజల నిత్య జీవితంపై ప్రభావం చూపించే ఉప్పును ఉద్యమానికి ఆయుధం చేసుకున్న ధీశాలి. నిత్యావసరాలను, అత్యంత ప్రభావం చూపే అంశాలే ఆయన ఉద్యమ ఇతి వృత్తాలు. అందుకే దండి ఉప్పు సత్యాగ్రహం యావత్ దేశాన్ని కదలించింది. అందుకే అంతకు ముందు ఎంతో మంది స్వతంత్ర ఉద్యమాన్ని నడిపినా గాంధీకి ముందు గాంధీ తర్వాత అనే విభజన రేఖ వచ్చింది. అంతలా ఉద్యమాల ను, ప్రజలను, పాలకుల ను గాంధీ ప్రభావితం చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే తెల్లవారిని తరిమి కొట్టేందుకు ఎలాంటి ఆయుధాలు అక్కర్లేకుండా ముందుకు సాగిన ఉక్కు సంకల్పం గాంధీ సొంతం. నాడు బ్రిటిషు ప్రభుత్వంపై యుద్దం చేయడానికి ఆయన అహింసను ఆయుధంగా చేసుకు న్నాడు కనుకనే బలవంతులైన వారిని ఎదిరించ గలిగారు. ప్రజలు కూడా ఎక్కడిక్కడా అహింసతో అడ్డుకున్నారు. గోచీ పెట్టుకున్న ఈ పెద్దాయన తో తమకు పేచీ లేదని బ్రిటిషు పాలకులు భావించేలా చేశారు గాంధీ. కానీ ఆయనే తన శాంతియుత పద్దతులతో బ్రిటిషర్లను గడగడలాడించాడు. ఆనాటి ఉద్యమాన్ని ప్రత్యక్షంగా చూసిన వారు గాంధీ పట్ల ఆరాధ్య భావం పెంచుకున్నారు. ఆయన ఉద్యమానికి ముగ్ధులయ్యారు. ఇంతటి అసాధారణ ప్రతిభ కలిగిన ఓ వ్యక్తి రక్త మమాంసాలతో ఈ భూమ్మీద జీవించాడంటే నమ్మలేకపోతున్నా మంటూ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ గాంధీ గురించి చేసిన వ్యాఖ్యలు మహాత్ముడి గొప్పతనానికి నిదర్శనాలు. తాను చెప్పిన సిద్దాంతాన్ని ఆచరించి చూపిన మహనీయుడు బాపు. ప్రజలను తమ సమస్యల పట్ల ముందు కు తీసుకుని వెళ్లాలన్న విషయాలను సూటిగా, భక్తి మార్గంలో, నైతిక మార్గంలో బోధించారు. ఆవే ఆయనను మహాత్ముడిగా నిలబెట్టాయి. చెప్పిన వాటిని ఆచరించడం వల్లనే ప్రపంచ చరిత్రలో ఆయన చిరస్మరణీయమైన వ్యక్తిగా నిలబడ్డాడు.



# ప్రభుత్వ సాయం ఎప్పటికీ అవసరమే

**హైదరాబాద్,జనవరి28:** నిరుద్యోగం పెరిగిపోతున్న దశలో భృతి కోసం నిరుద్యోగ యువత ఎదురు చూస్తోంది. ఇప్పటికీ ఉద్యోగాల నియామకం జరగడం లేదు. అరకొర ప్రకటనలు కూడా దాహం తీర్చేలా లేవు. నిరుద్యోగభృతిపై సిఎం కెసిఆర్ ప్రకటన చేసినా ఎలాంటి కార్యాచరాణ ముందుకు రాలేదు. ఉద్యోగ నోటిఫికేషన్లు అంతంతమాత్రంగానే ఉండడంతో యువతలో నిరుత్సాహం కనిపిస్తోంది. నిరుద్యోగ భృతి అందక పోవడంతో పూట గడవడం కష్టంగా మారుతుందని నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడాదే ఎన్నికలు రాబోతున్నా ..నేటికీ నిరుద్యోగ భతిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చింది. ఈ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో సైతం పెట్టింది. తీరా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకం అమలు కోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించిన అనంతరం అర్హులైన నిరుద్యోగులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉండి తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి, గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన, వయస్సు 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలలోపు ఉన్న నిరుద్యోగ యువతకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకానికి కావలసిన అర్హతలు సైతం పేర్కొంది. అర్హులైన ఒక్కో నిరుద్యోగికి నెలకు రూ.3016 అందజేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఈ పథకం అమలు కోసం బడ్జెట్‌లో సైతం నిధులను కేటాయించింది. కానీ ఇప్పటికీ అమల్లోకి రాకపోవడంతో నిరుద్యోగులు ఆందోళన చెందు తున్నారు. సొంతంగా ఏదైనా వ్యాపారం పెడదామని అనుకున్నా రుణాలు సైతం అందక ఇబ్బందులు పడుతున్నారు. నిరుద్యోగుల పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా మారింది.నిరుద్యోగ భృతి అందని ద్రాక్షగా మారడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూటగడవడం కష్టంగా మారిన నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోగా ఇందులో కేవలం



గ్రామానికి ఇద్దరు, ముగ్గురికి మాత్రమే ఇస్తున్నారు. బడ్జెట్ లేదనే కారణంతో అందరికీ రుణాలు అందడం లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేక స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకుంటే చివరికి ఆ రుణాలు కూడా అందకపోవడంతో యువత పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతీ యువకు లకు నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకోవాలని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య కోరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంని, ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి యువతకు భరోసా కల్పించాలన్నారు.

# జాతీయ వార్తలు

## ఆన్ లైన్ మోసగాళ్ళ గుట్టును ఛేదించిన ఢిల్లీ పోలీసులు

**30 వేల మందికి పైగా మోసం, 200 కోట్లకు పైగా మోసం**

**చైనా, దుబాయ్ ముఠాల గుట్టు బట్టబయలు**

**న్యూఢిల్లీ జనవరి 28 (ప్రజా మంటలు):** అమెజాన్‌లో పార్ట్‌టైమ్ 'వర్క్ ఫ్రమ్ హోమ్ జాబ్స్' పేరుతో ఇప్పటివరకు 30,000 మందిని మోసం చేసిన చైనీస్ మోసం మాడ్యూల్‌ను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. దీంతో పాటు 200 కోట్లకు పైగా మోసం చేశాడు. ఢిల్లీ, గురుగ్రామ్, హర్యానాలోని ఫతేహాబాద్‌లకు చెందిన ఈ ముఠాలోని ముగ్గురు సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన నిందితులను సతీష్ యాదవ్,



అభిషేక్ గార్గ్, సందీప్‌లుగా గుర్తించారు. అభిషేక్ పేటీఎంలో డిప్యూటీ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ముఠా నాయకుడు వికాస్ మల్హోత్రా ప్రస్తుతం పరారీలో ఉన్నాడు, ప్రస్తుతం జార్జియాలో ఉన్నాడు. ఢిల్లీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ముఠా నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించి, యూట్యూబ్, వాట్సాప్ మరియు ఇన్‌స్టాగ్రామ్ వంటి వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వాటిని ప్రచారం చేసేవారు. కాగా, ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగం ఇప్పిస్తామనే పేరుతో దుండగులు ఖాతాలో డబ్బులు వేస్తున్నారు. ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు అందడంతో సమయం కోల్పోకుండా దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదుదారుడి నుంచి రూ.1లక్ష 18వేలు మోసపూరితంగా కోటక్ మహీంద్రా బ్యాంకు ఖాతాకు బోగస్ కంపెనీకి బదిలీ చేశారని, ఆ తర్వాత దానిని 7 వేర్వేరు కంపెనీలకు బదిలీ చేశారని విచారణలో తేలింది. పోలీసులు ఆ బ్యాంకు ఖాతాను తనిఖీ చేయగా.. ఆ రోజు 30 వేల మందిని రూ.5 కోట్ల మేర మోసం చేశారు. క్రిప్టోకరెన్సీ, రిజర్వ్‌పే తదితర యాప్‌ల ద్వారా మోసపూరిత డబ్బును చైనా, దుబాయ్‌లకు పంపుతున్నట్లు డీఎస్పీ దేవేష్ మహేల తెలిపారు. విచారణలో, నకిలీ వెబ్‌సైట్ సర్వర్ చైనాలోని బీజింగ్‌లో ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. జార్జియాలో ఉన్న ఈ ముఠా నాయకుడు వికాస్ మల్హోత్రాను చేరుకోవడానికి పోలీసులు ఇప్పుడు ప్రయత్నిస్తున్నారు.

## ఆధ్యాత్మిక జ్ఞానోదయం పేరుతో మహిళా అనుచరుల ప్రలోభం కెనడియన్ గురువును అరెస్ట్

**న్యూఢిల్లీ జనవరి 28 (ప్రజా మంటలు):** కెనడాలోని ఓ ఆధ్యాత్మిక నాయకుడు మహిళా అనుచరులను లైంగికంగా వేధించాడని ఆరోపణలుపై, ఎడ్మోంటన్‌లోని పోలీసులు 63 ఏళ్ల జాన్ డి రూయిటర్ (అకా రత్నరా



ఉఫి ఇయాని)ని రూటర్ కెనడాలో అత్యంత ధనిక ఆధ్యాత్మిక నాయకుడిగా పరిగణించబడ్డాడు. జాన్ డి రూయిటర్ 2017 మరియు 2020 మధ్య అనేక మంది మహిళా అనుచరులతో సంబంధాలు కలిగి ఉన్నాడు. ఇందుకోసం ఆయన ఆధ్యాత్మిక జ్ఞానం సహాయం తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, "నిందితుడు తన అనుచరులలోని కొంతమంది మహిళా సభ్యులతో లైంగిక కార్యకలాపాలకు పాల్పడటానికి తనను ఆత్మ ప్రేరేపించిందని చెప్పాడు." అలా చేయడం వల్ల వారు "ఆధ్యాత్మిక జ్ఞానోదయం" పొందడంలో సహాయపడతారని జాన్ డి రూయిటర్ మహిళలకు చెప్పారు. జాన్ డి రూయిటర్ దశాబ్దాలుగా కెనడాలోని ఆధ్యాత్మిక సంఘానికి నాయకత్వం వహించారు

## లడఖ్‌లో భారత్, చైనాల మధ్య మరింత ఘర్షణ ఉండవచ్చు: భద్రతా నివేదిక

**న్యూఢిల్లీ జనవరి 28 (ప్రజా మంటలు):** లడఖ్‌లో భారత్, చైనా సైనికుల మధ్య సరిహద్దు ఘర్షణ మరింత పెరిగే అవకాశం ఉంది. వార్తా సంస్థ రాయిటర్స్, భద్రతా అంచనాను ఉటంకిస్తూ, బీజింగ్ ఈ ప్రాంతంలో సైనిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమే దీని వెనుక ఉన్న



అతిపెద్ద కారణం. జనవరి 20 నుంచి 22 వరకు జరిగిన అత్యున్నత పోలీసు అధికారుల సదస్సులో సమర్పించిన లడఖ్ పోలీసుల కొత్త రహస్య పరిశోధనా పత్రంలో ఈ అంచనా భాగమని నివేదిక పేర్కొంది. సరిహద్దులో భారతదేశం మరియు చైనా సైనికుల మధ్య ఘర్షణలు మొదట జూన్ 2020లో గాల్వాన్ వ్యాలీ వివాదంలో బయటపడ్డాయి. లడఖ్‌లో జరిగిన భీకర వివాదం తర్వాత భారత్, చైనాల మధ్య సంబంధాలు కూడా అంత బాగా లేవు. గాల్వాన్ వ్యాలీ ప్రతిష్టంభన తర్వాత దశాబ్దాల తర్వాత భారతదేశం మరియు చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

## పఠాన్ బహిష్కరణ -"ఇలాంటి సంఘటనలు సమాజాన్ని పాడుచేస్తాయి"

**న్యూఢిల్లీ జనవరి 28 (ప్రజా మంటలు):** కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ కొన్ని చిత్రాలను లక్ష్యంగా చేసుకుని 'బహిష్కరణ సంస్కృతి'ని ఖండించారు, భారత దేశం 'సాఫ్ట్ పవర్'గా తన ప్రభావాన్ని పెంచుకోవడానికి కృషి చేస్తున్న



సమయంలో ఇటువంటి సంఘటనలు వాతావరణాన్ని దెబ్బతీశాయని అన్నారు. సినిమా విషయంలో ఎవరికైనా సమస్య ఉంటే సంబంధిత ప్రభుత్వ శాఖతో మాట్లాడాలని, వారు చిత్ర నిర్మాతలతో సమస్యను పరిష్కరించగలరని ఠాకూర్ అన్నారు. వివిధ సంఘాలు సినిమాలను బహిష్కరించడం గురించి అడిగినప్పుడు, ఠాకూర్ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, "భారతదేశం 'సాఫ్ట్ పవర్'గా తన ప్రభావాన్ని పెంచుకోవడానికి ఆసక్తిగా ఉంది, అయితే భారతీయ సినిమాలు ప్రపంచంలోని ప్రతి మూలలో అలలు సృష్టిస్తున్న తరుణంలో, అలాంటి విషయాలు వాతావరణాన్ని పాడుచేస్తాయని అన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో ఉజ్వల భవిష్యత్తు : మంత్రి కొప్పుల

**అబ్బాపూర్ / గొల్లపల్లి జనవరి 28 (ప్రజా మంటలు):** ఆయిల్ పామ్ సాగుతో రైతన్నలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు.అన్నారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జగిత్యాల మరియు లోహియా ఎడిబుల్ ఆయిల్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ , తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ (టెస్కాబ్) చైర్మన్ కొండూరి రవిందర్ రావు , జిల్లాపరిష్ఠ్ చైర్పర్సన్ దావ వసంత, జిల్లా కలెక్టర్. జి.రవి, ఫాక్స్ చైర్మన్ వొరుగంటి రమణారావు లు పాల్గొన్నారు. ఉద్యాన, ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో పెగడపెల్లి సింగిల్ విండో చైర్మన్ వోరుగంటి రమణా రావు గారి వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ,



తెలంగాణలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడం కేసీఆర్ గారి ముందు చూపుకు నిదర్శనం అన, వినూత్నముగా నూతన వ్యవసాయములో భాగంగా ఆయిల్ ఫామ్ సాగు చేయడం ఒక శుభపరిణామం అని మంత్రి అన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యాక నూతన వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టాక తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు, చిన్న కమతాలలో పెద్ద పెద్ద ఆదాయాలు రావడం చూస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి అన్ని విధాలుగా ప్రయోజనం ఉంటుందన్నారు, చెరకు, వరి మినహా అన్ని పంటలను ఇందులో అంతర పంటలుగా సాగు చేయొచ్చన్నారు. అంతర పంటల సాగుతో రైతులు అదనపు ఆదాయం పొందొచ్చమీ మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో పామ్ ఆయిల్ సాగుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని,. ఆయిల్ పామ్ సాగులో జగిత్యాల జిల్లా మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలపాలన్నారు..ఈ కార్యక్రమంలో వివిధ శాఖా అధికారులు. ప్రజా ప్రతినిధులు ప్రజలలు పాల్గొన్నారు.



# త్రిపురలో వేడెక్కిన రాజకీయం

## అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్, బిజెపిలు - 46 స్థానాల్లో పోటీచేయనున్న లెఫ్ట్ ఫ్రంట్

**అగర్తల,జనవరి28(ప్రజామంటలు):** త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇక్కడి ఎన్నికల్లో రాజకీయ వేడి రాజుకుంది. ఇప్పటికే అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో దిగారు. శనివారం ఉదయం కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. కాంగ్రెస్ అభ్యర్థి సుదీప్ రాయ్ బర్మన్ అగర్తల నుంచి బరిలో ఉండగా.. కేశవ్ సర్కార్ మజ్లిస్‌పురా నుంచి రంగంలో నిలిచారు. కాగా, బీజేపీ 46 మందిని ప్రకటించగా.. లెఫ్ట్ ఫ్రంట్ 46 మందిని నిలుపుతున్నట్లు ప్రకటించింది. మిగతా 13 సీట్లను కాంగ్రెస్‌కు వదిలిపెడుతున్నట్లు ప్రకటించింది. అయితే, వారు చెప్పినదానికంటే 4 స్థానాలు ఎక్కువగా కాంగ్రెస్ పోటీ చేస్తున్నట్లు తాజా జాబితా బట్టి తెలుస్తున్నది. త్రిపుర అసెంబ్లీకి ఎన్నికలు ఫిబ్రవరి 16 న ఒకే దశలో జరుగనున్నాయి. మార్చి 2 న కౌంటింగ్ జరుగుతుంది. ప్రశాంత సేన్ చౌదరి (మోహన్‌పుర), సిస్టా మోహన్ దాస్ (బర్జాలా-ఎస్సీ), సుదీప్ రాయ్ బర్మన్ (అగర్తల), ఆశీశ్ కుమార్ సాహా (టౌన్ బోర్డోలి), గోపాల్ రాయ్ (బనమాలిపూర్), కేశవ్ సర్కార్ (మజ్లిస్‌పురా), రాజ్‌కుమార్ సర్కార్ (బధాఘాట్-ఎస్సీ), సుషాంతా చక్రవర్తి (సూర్యమణినగర్), అశోక్



దెబ్బార్మా (చార్లియాం-ఎస్టీ), అశోక్ కుమార్ బైద్య (తెల్లాంపురా), టిటాన్ పాల్ (రాధాకిషోర్‌పూర్), ప్రాణ్‌జిత్ రాయ్ (మతార్‌బరీ), శ్రీమతి రుబి గోప్ (కమల్‌పూర్), దిబా చంద్ర (కమాచారా-ఎస్టీ), సత్యబన్ దాస్ (పబిచ్చర-ఎస్సీ), బిరాజిత్ సిన్హా (క్రైలాశ్‌హరార్), చాయన్ భట్టాచార్య (ధర్మనగర్) లు కాంగ్రెస్ జాబితాలో ఉన్నారు. మొత్తం 46 స్థానాలకు గాను సీపీఐ(ఎం) 43 స్థానాల్లో పోటీ చేస్తుండగా, ఇతర వామపక్ష భాగస్వాములైన సీపీఐ, ఆర్ఎస్‌పీ, ఫార్వర్డ్ బ్లాక్ ఒక్కో అభ్యర్థిని బరిలోకి దించనున్నాయని లెఫ్ట్ ఫ్రంట్ కన్వీనర్ నారాయణ్ కర్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, ఉప ప్రతిపక్ష నేత బాదల్ చౌదరి, మాజీ మంత్రులు భానులాల్ సాహా, సాహిద్ చౌదరి, తపన్ చక్రవర్తి సహా ఎనిమిది మంది సీపీఎం సిట్టింగ్ అభ్యర్థులను పక్కన పెట్టారు. జాబితాలో 24 మంది కొత్త ముఖాలు ఉన్నాయి. ఇలాఉండగా, త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు 48 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను బీజేపీ శనివారం ప్రకటించింది. ధన్‌పూర్ నుంచి కేంద్ర మంత్రి ప్రతిమా భూమిక్‌ను బరిలోకి దింపారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తున్నదని, మొత్తం 60 స్థానాల్లో తమ అభ్యర్థులు బరిలో నిలుస్తారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీబ్ భట్టాచార్జీ తెలిపారు.

# నాందేడ్ బిఆర్ఎస్ సభకు భారీగా ఏర్పాట్లు

**సభకు అనుమతి కోరుతూ ఎస్పీకి వినతిపత్రం**

**చుట్టుప్రక్క గ్రామల్లో నేతల పర్యటన**

**కిన్వట్ తాలూకాలో పర్యటించిన మంత్రి ఇంద్రకరణ్**

**నాందేడ్,జనవరి28(ప్రజామంటలు):** మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఫిబ్రవరి 5న నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు కిన్వట్ తాలుకా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. నాందేడ్ సభ సన్నాహకాల్లో భాగంగా శనివారం కిన్వట్ తాలూకాలోని అప్పారావుపేట గ్రామంలో మంత్రి పర్యటించి, బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను కలిశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ బీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని వారికి వివరించారు. ఇందులో భాగంగా పార్టీ లక్ష్యాలను మహారాష్ట్రవాసులకు వివరించేందుకు బహిరంగ సభను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం కేసీఆర్‌తో కలిసి నడిచేందుకు ముందుకు రావాలని కోరారు. 5న నిర్వహించే సభకు ముందు నాందేడ్ లోని సిక్కుల పవిత్ర స్థలం గురుద్వారను సీఎం కేసీఆర్ దర్శించుకుంటారని మంత్రి వెల్లడించారు. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు మంచి సంబంధాలు ఉన్నాయని, ఇక్కడి ప్రజలకు రక్త సంబంధీకులు, బంధుత్వాలు ఉన్నాయని గుర్తు చేశారు. కేంద్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రాధాన్యత పెరగనుందని వెల్లడించారు. దేశ ప్రజలు సైతం బీఆర్ఎస్‌ను కోరుకుంటూ బీఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఫిబ్రవరి 5న నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు



ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధులు ఎంపీ బీబీ పాటిల్, ప్రభుత్వ విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యేలు హన్మంత్‌షిండే, షకీల్ అమీర్, జీవన్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్‌తోపాటు పలువురు బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే నాందేడ్‌కు వెళ్లి అక్కడి ఎస్పీ కృష్ణకోష్టేను కలిశారు. బీఆర్ఎస్ బహిరంగ సభకు అనుమతివ్వాలని దరఖాస్తు చేశారు. సభకు కావాలసిన బందోబస్తు ఏర్పాట్లను కలిపించాలని కోరారు. అనంతరం నాందేడ్ గురుద్వార్ గ్రౌండ్‌ను సభ ఏర్పాట్లు కోసం పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా నాందేడ్‌కు చేరుకునే సీఎం కేసీఆర్ మొదట అక్కడి గురుద్వార్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.



అక్కడి నుంచి నేరుగా బహిరంగ సభకు వెళతారు. బహిరంగ సభ ప్రారంభం ముందే మహారాష్ట్రకు చెందిన వివిధ నేతలను బీఆర్ఎస్‌లో చేర్చుకుంటారు. బహిరంగ సభ విజవయంతం చేసేందుకు నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర నేతలకు బాధ్యతలు అప్పగించడంతో పాటు వారు అక్కడే ఉండి ఏర్పాట్లు చేపడుతున్నారు.

# తిరుమలలో వైభవంగా రథసప్తమి వేడుకలు

**వాహనసేవలను దర్శించుకుని పులకించిన భక్తులు**

**తిరుమల,జనవరి28(ప్రజామంటలు):** తిరుమల శ్రీవారి ఆలయంలో రథసప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి. సప్త వాహనాలపై మలయప్పస్వామి భక్తులకు దర్శనచ్చారు. సూర్యప్రభ వాహనంపై తిరుమాఢ వీధుల్లో మలయప్ప స్వామి భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 9 గంటలకు చిన శేష వాహన సేవ,11 గంటలకు గరుడ వాహన సేవ నిర్వహించచారు. మధ్యాహ్నం హనుమంత వాహనంపై శ్రీవారు దర్శనమిచ్చారు. సాయంత్రం కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనంపై దర్శనమివ్వనున్నారు. ఇక రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహనంపై భక్తులకు కనిపించనున్నారు. ఈ క్రమంలో తిరుమల తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో రథ సప్తమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సూర్యప్రభ వాహనంపై మలయప్పస్వామి దర్శనమిచ్చారు. ప్రతి ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు ప్రత్యక్ష దైవం సూర్యనారా యణుడి జన్మదినాన్ని



పురస్కరించుకుని రథసప్తమి వేడుకలను టీటీడీ అత్యంత వైభవంగా నిర్వహిస్తుంది. ఈ క్రమంలో శ్రీవారు సప్తవాహనాలపై దర్శనం ఇచ్చారు. శ్రీమలయప్ప స్వామివారు సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చందప్రభ వాహనాలపై అనుగ్రహించడం విశేషం. ఈ నేపథ్యంలో శ్రీవారు భక్తులు రథసప్తమి వేడుకలను మినీ బ్రహ్మోత్సవాలుగా భావిస్తారు. స్వామివారిని దర్శించుకోవడానికి భారీ సంఖ్యలో తిరుమల క్షేత్రానికి చేరుకున్నారు. రథ సప్తమి సందర్భంగా తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. ఎక్కడ చూసినా భక్తులే కనిపించారు. దీంతో తిరుమలలో టీటీడీ భారీ ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం మాడ వీధుల్లోని గ్యాలరీల్లో నిరంతరాయంగా అన్నప్రసాదాలు, అన్న పానియాలు వితరణ చేపట్టారు. రద్దీకి తగినవిధంగా అక్కడక్కడా తాత్కాలిక షెడ్లు ఏర్పాట్లు చేసింది. అయినప్పటికీ భక్తులకు వసతి సదుపాయాలు లేకపోవడంతో చలిలోనే స్వామివారి దర్శనం కోసం ఆరుబయట గడిపేసారు. రథసప్తమి నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న టీటీడీ వీఐపీ బ్రేక్, ఆర్జిత సేవలు సర్వ దర్శన టోకెన్ల జారీ రద్దు చేసింది. భక్తులకు అందుబాటులో స్వామివారి ప్రసాదం 4 లక్షల లడ్డూలను బఫర్ స్టాక్ ఉంచుకుంది. సూర్యోదయం నుండి చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారిని వేంచేపు చేస్తారు.

## దేశంలోనూ ఆదర్శ పాలన లక్ష్యంగా బిఆర్ఎస్ ఏర్పాటు



**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి**

**సిద్ధిపేట,జనవరి28 (ప్రజామంటలు):** దేశంలో ఆదర్శపాలన అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్‌ను జాతీయ పార్టీగా మార్చారని మెదక్ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండలం తిమ్మక్కపల్లి గ్రామంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు కొట్లాడిన విధంగానే దేశానికి ఆదర్శ పాలన అందించడమే బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గడిచిన ఎనిమిదేండ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ దేశానికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి , సంక్షేమం చూసి కేంద్ర మంత్రులు, నీతి అయోగ్ తెలంగాణలో జరుగుతున్న కార్యక్రమాలను ప్రశంసిస్తున్నారని అన్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు రాబోయే రోజుల్లో కేసీఆర్ బీఆర్ఎస్ ద్వారా కీలకపాత్ర పోషించనున్నా రని వివరించారు. ఇప్పటికే అనేక మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌కు ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు,ఎస్సీ, రెడ్డి, కుర్మ కమ్యూనిటీహాల్ భవనాలకు భూమి పూజ చేశారు. బాలవికాస వాటర్ ఎలాంట్ ఏటీడబ్ల్యూ కార్డులను, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. పలు పార్టీలకు చెందిన యువకులు ఎంపీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జడ్పీటీసీ యాదగిరి, ఏఎంసీ చైర్మన్ ఇప్ప లక్ష్మి, సర్పంచ్ నిర్మలా రాజిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ పాల రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కవితను కలుసుకున్న నటుడు శరత్ కుమార్

**బిఆర్ఎస్ ఏర్పాటు తదితర అంశాలపై చర్చ**

**హైదరాబాద్,జనవరి28 (ప్రజామంటలు):** ప్రముఖ నటుడు, ఆల్ ఇండియా సమతావ మక్కల్ కచ్చి అధ్యక్షుడు శరత్ కుమార్ ఎమ్మెల్సీ కవితతో భేటీ అయ్యారు. హైదరాబాద్‌కు వచ్చిన శరత్ కుమార్ నేరుగా కవిత నివాసానికి వెళ్లి ఆమెతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత దేశ రాజకీయాలు, ఇతర అంశాలపై ఇరువురు చర్చించారు. బీఆర్ఎస్ పార్టీ



స్థాపన ఉద్దేశాలు, లక్ష్యాలు, ఎజెండా వంటి అంశాల గురించి శరత్ కుమార్.. కవితను అడిగి తెలుసుకున్నారు. ఇరువురు నేతలు ప్రస్తుత దేశంలోని రాజకీయాలపై చర్చించారు. తమిళనాడులో బిఆర్ఎస్ ఏర్పటు గురించి కూడా కవిత ప్రస్తావించినట్లు సమాచారం.

## ఏకశిల పాఠశాల
# గుర్తుంపును రద్దు చేయాలి

**విచక్షణా రహితంగా కొట్టిన ప్రిన్సిపాల్**

**ప్రిన్సిపాల్ పై పిడి యాక్ట్ నమోదు చేయాలి**

**హుజురాబాద్ జనవరి 28 (ప్రజామంటలు):** హుజురాబాద్ పట్టణం తుమ్మనపల్లి గ్రామంలోని ఏకాశీల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని చితకబాదిన



ఉపాధ్యాయుడు పై క్రిమినల్ కేసులు బుక్ చేయాలనీ పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ.... పాఠశాల గుర్తింపు ను రద్దు చేయాలి అని అన్నారు. విచక్షణా రహితంగా కొట్టిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోని పిడి యాక్ట్ నమోదు చేయాలని గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పిడిఎస్యు జిల్లా అధ్యక్షకార్యదర్శి అంగిడి కుమార్, కుతాటి రాణప్రతాప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి కేషబోయిన రాము, ఎస్ఎఫ్ఐ పోడిషెట్టి అభిలాష్, నాయకులు అరవింద్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ గెలుపే
# లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

**సర్పంచ్ శ్రీపతిబాపు**

**మహాదేవపూర్ జనవరి 28 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సర్పంచ్ శ్రీపతిబాపు సమావేశం ఏర్పాటు చేశారు పోలింగ్ బూతుల వారిగా ప్రతి వంద మంది ఓటర్ల



బాధ్యత ఒక కార్యకర్తకు అప్పగిస్తూ జాబితాను సిద్ధం చేశారు రానున్న శాసన సభ సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నదే పార్టీ ఆదేశంగా శ్రేణులు పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, మండల యూత్ ప్రెసిడెంట్ అలీమ్ ఖాన్, టౌన్ ప్రెసిడెంట్ కూరతోట రాకేష్, మహిళ మండల అధ్యక్షులు ఓడేటి స్వప్న, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు సాజీద్, యూత్ టౌన్ అధ్యక్షులు రేవల్లి రాజశేఖర్, మెరుగు లక్ష్మణ్, కలబుగా ధర్మయ్య, రామకృష్ణ, తుంగల రమేష్ పోతా రామకృష్ణ మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స నిమిత్తం ఎల్ఒసిని
# అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల జనవరి 28 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ గణేష్ నగర్ కు చెందిన ఎం. చైతన్య అనారోగ్యంతో ఉండి చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులతో



బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 1,50,000 రూపాయల ఎల్ఒసి ని చైతన్య కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, సీనియర్ నాయకులు బాలే శంకర్, బండారి నరేందర్, కార్యదర్శి బోయినపల్లి ప్రశాంత్ రావు, కౌన్సిలర్ లు హరీష్, చాంద్ పాషా, జగదీష్, రాజేష్, నాయకులు బండారి విజయ్, రామ్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పురస్కార గ్రహీత 'శ్రీనివాస్ గౌడ్' కు కళాశ్రీ సత్కారం

**జగిత్యాల జనవరి 28 (ప్రజామంటలు):** తెలుగు సాహిత్యంలో ని వివిధ ప్రక్రియలో ఉత్తమ గ్రంథాలకు ప్రకటించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంక్రాంతి సాహితీ పురస్కారంకు నవలా ప్రక్రియ యందు జగిత్యాల జిల్లాకు చెందిన కల్లు, గీతా కార్మికుడు నెరెళ్ల శ్రీనివాస్ గౌడ్ రచించిన దులుదుమ్మ నవలకు



పొట్టిశ్రీరాములు విశ్వ విద్యాలయం పురస్కారం పొందిన సందర్భంగా కళాశ్రీ సాహితీ వేదిక జగిత్యాల అధినేత గుండేటి రాజు, సాహితీ వేత్త తుమ్మనపెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు.

# మొక్కకు నీరు పోస్తున్న మంత్రి కొప్పుల

**ఆయిల్ ఫామ్ సాగు బోచర్ల ఆవిష్కరణ**

**గొల్లపల్లి జనవరి 28 (ప్రజామంటలు):** మొక్కకు నీరు పోస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్. ఆయిల్ ఫామ్ సాగు బోచర్ల ఆవిష్కరించి మంత్రి కొప్పల ఈశ్వర్ మాట్లాడుతూ.... రైతు అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ఎజెండా మంత్రి ఈశ్వర్ అన్ని వేల సీఎం కేసీఆర్ పాలన రైతు సంక్షేమం వారి అభివృద్ధి ప్రధాన అజెండగా రైతుల అభివృద్ధి నిరంతరం పాటుపడుతున్నమని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో



టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రైతు ఓరగంటి రమణారావు చెందిన 25 ఎకరాల వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ సాగు పై జిల్లా ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించగా మంత్రి కొప్పుల ఈశ్వర్, చైర్మన్ కొండూరు రవీందర్రావు కలెక్టర్ గగులోతు రవి, జెడ్పి చైర్ పర్సన్ దా వసంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉద్యానధ్యాన వన శాఖ వ్యవసాయ శాఖ అధికారులకు రైతులకు స్థానిక టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతిలకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. రమణారావుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో మంత్రి ఆయిల్ మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించిన బ్రోచర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని నిరంతరం రైతులకు సంక్షేమానికి వారి అభివృద్ధికి పరితపిస్తున్నారని ఆ తపంలో నుంచి పుట్టిందే రైతుబంధు రైతు బీమా కాళేశ్వరం ప్రాజెక్ట్ లాంటివిని పేర్కొన్నారు రైతులు అధికంగా అభివృద్ధి చెందాలంటే కేవలం వరి వంటి సాధన పంట సాగుతో సరిపెట్టుకోకుండా మార్కెట్కు అనుగుణంగా డిమాండ్ ఉన్న పంటల సాగు వైపు దిష్టి సారించాలని వంట నూనెలను ఇతర దేశాల నుంచి దిగిన చేసుకుంటున్నామని మన జనాభా అవసరాలకు అనుగుణంగా సాగును ప్రభుత్వం పూర్తి ఇస్తుందని రైతులు ఆయిల్ నుంచి అధిక లాభాలను గడించాలని సూచించారు నాలుగు సంవత్సరాల పాటు ఆయిల్ ఫామ్ సాగుతో అంతర పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చున్నారు. వరి ధాన్యం కొనలేక ప్రభుత్వ ఆయిల్ ఫాం సాగు తో చేస్తుందని అపోహ పడద్దని రైతు అభివృద్ధి అవసరమైన చర్యలు తీసుకోవడం ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని మంత్రి ఉద్ఘాటించారు ఆయిల్ ఫాం సాగు రైతులు అధిక సంఖ్యలో చేపట్టి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని మంత్రి పేర్కొన్నారు ఆయిల్ ఫామ్ సాగుకు కావాల్సిన రుణాలు రైతులకు అందజేసేందుకు కేడీసీసీ బ్యాంకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని డిస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు అందిపుచ్చుకొని వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగును చేపట్టాలన్నారు. అనంతరం కలెక్టర్ గగులోతు రవి మాట్లాడుతూ ఆయిల్ శాఖ అధికారులు రైతులకు ఏళ్ల వేళు ్ర అందుబాటులో ఉంటూ అవగాహన కల్పిస్తున్నారని రైతులు అధిక విస్తీర్ణమి సాగులు చేపట్టాలని రైతులకు మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు రాయితీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. బాధితులకు మంత్రి పరామర్శ మండలంలోని వెనుమట్ల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మాజీ వైస్ ఎంపీపీ ఎల్లారెడ్డిని మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్ఎస్ఎన్ మండల కోఆర్డినేటర్ ముస్కు కృష్ణారెడ్డిని మంత్రి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఫోరం జిల్లా చైర్మన్ రాజ్ సుమన్ రావు,ఎంపీపీ శంకరయ్య, వైసీపీ అవుల సత్తయ్య, ఏఎంసీ చైర్మన్ హనుమండ్లు ,వైస్ చైర్మన్ లింగారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ,వెంకట మాధవరావు ,టిఆర్ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్, బాబు, సర్పంచ్ పద్మావతి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, సూపర్వైజర్ దేవదాస్, విస్తీర్ణ అధికారి అన్వేష్, తాసిల్దార్ మధు, ఎంపీడీవో నవీన్ కుమార్, జిల్లాలోని ఉద్యానవన శాఖ వ్యవసాయ శాఖ అధికారులు లోహియా, ఎడిబిల్ ఆయిల్ ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, పార్టీ స్థానిక ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# జంబూరీలో ప్రతిభ చాటిన తెలంగాణ స్కౌట్స్, గైడ్స్

**అభినందించిన నేషనల్ గైడ్ కమిషనర్ కల్వకుంట్ల కవిత**

**సికింద్రాబాద్ జనవరి 28 ( ప్రజామంటలు):** రాష్ట్రంలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ బాల, బాలికలు ఇంటర్ నేషనల్ కల్చరల్ జంబూరీ, నేషనల్ జంబూరీ ల్లో తమ ప్రతిభ చాటి, అనేక పతకాలు గెలుపొందడం అభినందనీయమని నేషనల్ గైడ్ కమిషనర్ కల్వకుంట్ల కవిత అన్నారు. గత డిసెంబర్ 21-27 వరకు కర్ణాటకలోని మూడబిద్రీ లో జరిగిన ఇంటర్ నేషనల్ కల్చరల్ జంబూరీ, ఈ ఏడాది జనవరి 4 నుంచి 10 వరకు రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరిగిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ జంబూరీ కార్యక్రమాలకు సంబందించిన నివేదిక, రాష్ట్రానికి వచ్చిన వివిధ పతకాలు, పురస్కారాలను రాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మీ, గైడ్ ఆర్గనైజింగ్ కమిషనర్ జి. అనంతలక్ష్మీ, సౌట్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ జి. పరమేశ్వర్ లు శనివారం కవితకు అందచేసి, వివరించారు. కర్నాటక లో జరిగిన ఇంటర్ నేషనల్ కల్చరల్ జంబూరీ దేశంలో నిర్వహించడం ఇదే ప్రథమమని, ఇందులో దేశంలోని ఆయా రాష్ట్రలతో పాటు విదేశాల నుంచి 50 వేల మంది స్కౌట్స్, గైడ్స్ పాల్గొన్నారని వారు వివరించారు. తెలంగాణ నుంచి 102 మంది పాల్గొనగా, కలర్ పార్టీ, మార్చ్ ఫాస్ట్, ఫోక్ డ్యాన్స్, బతుకమ్మ పండుగ, ఇండియన్ మ్యారెజ్ సిస్టమ్, స్టేట్ ఎగ్జిబిషన్, సాహసకృత్యాలను విజయవంతంగా నిర్వహించి తమ ప్రతిభా చాటారని తెలిపారు. ఇక 18 వ నేషనల్ జంబూరీ కార్యక్రమంలో మొత్తం 30 వేలమంది బాలబాలికలు పాల్గొన్నారని, ఇందులో తెలంగాణ నుంచి



300 వెళ్ళారని చెప్పారు. మొత్తం 22 ఈవెంట్స్ ల్లో పాల్గొన్న బాల, బాలికలు తమ ప్రతిభా పాటవాలు ప్రదర్శించి 6 ఏ గ్రేడ్ అవార్డులు, 8 బీ గ్రేడ్ అవార్డులను సాధించి, తెలంగాణను ముందు వరసలో నిలిపారని వారు పేర్కొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి

**ఎన్నారై సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి**

**హైదారాబాద్ జనవరి 28 (ప్రజామంటలు):** త్వరలో ప్రవేశపెట్టనున్న తెలంగాణ బడ్జెట్ లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని టిపిసిసి ఎన్నారై సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 లో టిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. గత ఎనిమిదిన్నర ఏళ్లలో 1700 మంది తెలంగాణ వలస కూలీలు గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో మృతి చెందారని, ఇందుకు శంషాబాద్ విమానాశ్రయం పోలీస్ స్టేషన్ లో శవపేటికల రిజిస్టర్ సాక్ష్యం అని సింగిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆయన కోరారు. ఏటా రూ.18 వేల కోట్ల విదేశీ మారకం ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు ఒక్కొక్కరు రూ.10 వేల చొప్పున ప్రతినెలా 1,500 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తున్నారని టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బి. ఎం. వినోద్ కుమార్ అన్నారు. ఈ విధంగా ఏడాదికి 18 వేల కోట్ల రూపాయల చొప్పున గత ఎనిమిదిన్నర ఏళ్లలో ఒక లక్ష 53 వేల కోట్ల రూపాయలు తెలంగాణకు చేరి ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి



దోహదపడిందని ఆయన అన్నారు. ఈ డబ్బు వినియోగంలోకి వచ్చి కనీసం 10 శాతం స్థానిక పన్నుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గత ఎనిమిదిన్నర ఏళ్లలో 15 వేల 300 కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని వినోద్ కుమార్ అన్నారు. తమ చెమట చుక్కల ద్వారా సంపాదించిన సొమ్మును స్వదేశానికి పంపిన వలస కూలీల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గోపిడి ధనుంజయ ఆవేదన వ్యక్తం చేశారు.

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలోని ప్రసిద్ధి చెందిన సూర్య దేవాలయంలో రథసప్తమి సందర్భంగా విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.**



## నేడే జనగామలో
# "ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం"

**జనగామ జనవరి 28 (ప్రజామంటలు):** ఈనెల 29న జనగామ జిల్లాలో నిర్వహించు ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. జనగామ శనివారం జరిగిన



సమావేశంలో కోరారు. స్థానిక జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ వద్ద గల కామాక్షి ఫంక్షన్ హాల్ లో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజు, ఈటల రాజేందర్ ముదిరాజ్, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తెలంగాణ గాన కోకిల గొట్టే కనకవ్వ ముదిరాజ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ముదిరాజులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ముదిరాజుల ఐక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్, ముదిరాజ్ సీనియర్ నాయకులు పిట్టల కుమార్ ముదిరాజ్,తుపాకుల రాములు ముదిరాజ్, ఇట్టబోయిన రమేష్ ముదిరాజ్, కీర్తి వీరేందర్ ముదిరాజ్,టిఎన్జిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండేలా శ్రీనివాస్ ముదిరాజ్, దండు శ్రీనివాస్ ముదిరాజ్, పిట్టల సత్యం ముదిరాజ్, సోనబోయిన ఉమేష్ ముదిరాజ్, ముదిరాజ్ జనగామ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ ముదిరాజ్, కాగితాల అజయ్ ముదిరాజ్, శానబోయిన మైపాల్ ముదిరాజ్, ఆకుల క్రాంతి, కోట వినోద్ ముదిరాజ్, కట్ల సదానందం ముదిరాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థులతో యోగాపై
# అవగాహన కార్యక్రమాలు

**హుజూరాబాద్ జనవరి 28 (ప్రజామంటలు):** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక హైస్కూల్ గ్రౌండ్ లో సామూహిక సూర్య నమస్కార కార్యక్రమాన్ని శ్రీ వివేకానంద యోగాసమతి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం




జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా సీనియర్ సే జార్జ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ యోగా నిత్య సాధన చేయడం వలన శారీరకంగానే కాకుండా మానసిక ఆరోగ్యంగా కూడా జీవించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ చల్లూరి శ్రీధర్ విద్యార్థులతో సూర్య నమస్కారాలు ఆసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్, ప్రభుత్వ న్యాయవాది కేతిరి శ్రీనివాస్ రెడ్డి, లోకాదాల సభ్యులు ఎతిపతి అరుణ్ కుమార్ సమ్మయ్య న్యాయవాదులు కృష్ణారెడ్డి, జయపాల్ రెడ్డి, సరిత, మాధవి స్థానిక ఎస్సై రాజన్న, వెంగళ రాధాకృష్ణ, నమశ్శిని సిద్ధార్థ వినయ్ మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల ప్రకారం భవనాలు నిర్మించుకోవాలి

**జనగామ జనవరి 28 (ప్రజామంటలు):** ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాల అనుమతులు తీసుకొని అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలు, కట్టడాలను శనివారం జనగామ పట్టణంలో కలెక్టరేట్ ఎదురుగా,



(బతుకమ్మకుంట) ప్రిస్టన్ కాలనీ లలో కూల్చివేతలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ కన్వీనర్ సిహెచ్ .మధుమోహన్ మాట్లాడుతూ.... ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలు అనుమతులు తీసుకొని అనుమతులకు లోబడకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడితే చట్ట పరంగా చర్యలు తీసుకొని కూల్చివేతలు చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఇప్పటికే పత్రికలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించామని ఆయన చెప్పారు. ఈరోజు జరిగిన కూల్చివేతల్లో జిల్లా టాస్ ఫోర్స్ కన్వీనర్, సిహెచ్. మధుమోహన్, జిల్లా కమిటీ సభ్యులు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ దేవేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ, జిల్లా ఫైర్ అధికారి సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



**"ప్రజామంటలు జాతీయ దినపత్రిక" నూతన సంవత్సర కాలెండర్ ను ఆవిష్కరించిన ట్రస్మా రాష్ట అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు. పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవరెడ్డి, హుజూరాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు బద్దుల రాజకుమార్ యాదవ్, పరెడ్డి రవీందర్ రెడ్డి, ట్రస్మా నాయకులు, పరాంకుషం కిరణ్, వకులాభరణం వెంకన్న, కామని రవీందర్ లతో హుజూరాబాద్ రిపోర్టర్ దాసరి కోటేశ్వర్.**

## జనగామ లోని మెడికల్ షాపులు, స్టోర్స్ ఆకస్మిక తనిఖీ

**డ్రగ్ ఇన్స్పెక్టర్ ఏ. బాల కృష్ణ**

**జనగామ జనవరి 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశాల మేరకు టెస్ట్ పర్చేజ్, మారువేషంలో మందులు కొనుగోలు చేసి తనిఖీలు నిర్వహించినట్లు డ్రగ్ ఇన్స్పెక్టర్ ఏ. బాలకృష్ణ తెలిపారు.



జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, నెహ్రూ పార్క్ తదితర ప్రదేశాలలో సుమారు (30) మెడికల్ షాపులను మారువేషంలో తనిఖీ చేసి దగ్గు టానిక్, నిద్ర మాత్రల రూపంలో అమ్ముతున్న నిషేధిత మందులు ట్రాక్సేన్, ట్రాలో డాల్, డ్రగ్స్ ను గుర్తించామని వారిపై ఔషధ నియంత్రణ చట్టం 65, విత్ 18 ఏ6 ప్రకారం షోకాజు నోటీసులు, కేసులు నమోదు చేశామని, పట్టుబడ్డ డ్రగ్స్ ను పరీక్షల నిమిత్తం సీల్ చేసి భద్రపరిచినట్లు డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. జిల్లాలో నిషేధిత డ్రగ్స్ మందులు అమ్మిన కొనుగోలు చేసిన మెడికల్ షాపులలో అధిక ధరలు అమ్మిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎలాంటి సమాచారం ఉన్న తమకు సమాచారం అందించాలని తెలిపారు.

## ములుకనూర్ మోడల్ స్కూల్లో 6వ తరగతికి నూతన ప్రవేశాలు

**భీమదేవరపల్లి జనవరి 28 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ తెలంగాణ మోడల్ స్కూల్ లో 2023- 24 సంవత్సరానికి ఆరవ తరగతిలో నూతన ప్రవేశాల కొరకై 100 సీట్లకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి. కుమార్ తెలిపారు. అలాగే 7 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఆయా తరగతుల ఖాళీలకు అనుగుణంగా సీట్లను భర్తీ చేసే కార్యక్రమం కొనసాగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని సంబంధిత జిరాక్స్ కాపీలను పాఠశాలలో ఫిబ్రవరి 15లోగా అందజేయాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16న నిర్వహించినట్లు తెలియజేశారు. కాబట్టి విద్యార్థిని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పూర్తి వివరాలకు పాఠశాల పని దినములలో సంప్రదించాలని కోరారు.

## జనవరి 30వ తేది ప్రత్యేక "కంటి వెలుగు" శిబిరాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి

**జనగామ జనవరి 28 (ప్రజామంటలు):** ఈనెల 30వ తేదీ సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ రూమ్ నెంబర్ జి (21) లో ఉదయం గం.10.30 ల నుండి నిర్వహించనున్న ప్రత్యేక "కంటి వెలుగు" శిబిరంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక కంటి వెలుగు శిబిరాన్ని జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవం

**జగిత్యాల జనవరి 28 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో అనైత్య ఎడ్యుకేషనల్ సొసైటీ వారి స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన







రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. చంద్రశేఖర్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా ఎస్పీ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన భాస్కర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ మరియు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

# ప్రాణాపాయంలో ఉన్నవారికి సంజీవని సీపీఆర్

**3వ రోజు సీపీఆర్ ట్రైనింగ్ తీసుకున్న 1936 మంది**

**సికింద్రాబాద్ జనవరి 28 (ప్రజామంటలు):** గత మూడు రోజులుగా గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్నిలో జరుగుతున్న సీపీఆర్ అవేర్నెస్ ప్రోగ్రామ్ లో శనివారం చివరి రోజున 1936 మంది శిక్షణ తీసుకున్నారు. ఇందులో ఇంజనీరింగ్, డిగ్రీ స్టూడెంట్స్, వాలంటీర్లు, మెడికల్ స్టాఫ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉన్నారు. గాంధీ అలుమ్ని అసోసియేషన్, గ్లోబల్ అలయెన్స్, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రి ఆవరణలోని అలుమ్నీ భవనంలో మూడు రోజులుగా కమ్యూనిటీ హ్యాండ్స్ ఆన్ కార్డియోపల్మనరీ రిసక్టేషన్ (సీపీఆర్) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో పోలీస్ అధికారులు, సిబ్బంది, వైద్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, డిగ్రీ, ఇంజనీరింగ్ స్టూడెంట్స్ మొత్తం 3342 మంది సీపీఆర్ పై ట్రైనింగ్ తీసుకున్నారు. ఈసందర్భంగా వైద్య నిపుణులు అత్యవసర పరిస్థితుల్లో చేయాల్సిన సీపీఆర్ పద్ధతిని వివరించారు. కార్డియక్ అరెస్ట్ అయిన వారి ఛాతీపై రెండు చేతులు బిగించి 120 సార్లు, 5 సెం.మీ లోతుకు తగ్గకుండా, ఆగకుండా నొక్కడం వలన ఆగిన గుండె తిరిగి కొట్టుకోవడం ఆరంభమై, మెదడుకు ఆక్సిజన్ అందుతున్నారు. దాని వలన ఆసుపత్రి కి పోయే లోగా సదరు వ్యక్తిని ప్రాణగండం నుంచి తప్పించవచ్చున్నారు. ఒక్కో బ్యాచ్ కు గంట పాటు థియరీ క్లాసులతో పాటు సీపీఆర్ ఎలా చేయాలో ప్లాస్టిక్ మనిషి బొమ్మలతో చేయించి చూపించారు. సీపీఆర్ పద్ధతి సమాజంలో ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని, ఏ క్షణం గుండె ఆగిపోతుందో తెలియని రోజులివి అని, అందుకే ఇది సోషల్ అవేర్నెస్ కింద స్వచ్ఛందంగా చేపట్టామని నిర్వాహకులు తెలిపారు.



సీపీఆర్ తెలిసిన వ్యక్తి ఆక్షణాన డాక్టర్ తో సమానమన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, సురకంటి రవీందర్, డా. కొల్లిపర రాజశేఖర్, డెన్నిస్ మెకాలీ (చికాగో), అలుమ్ని ప్రతాప్ రెడ్డి, డా. జీ.ఆర్. లింగమూర్తి, డా. ఏవీ రత్నం, జనహిత సేవా ట్రస్ట్ వాలంటీర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు. మళ్ళీ వచ్చే ఏడాది జనవరి లో సీపీఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆర్గనైజర్స్ తెలిపారు. గవర్నర్ విజ్ఞప్తి మేరకు త్వరలో రాజ్ భవన్ లో సీపీఆర్ పై శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

# జగిత్యాల ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**సామాన్య ప్రజలకు సేవల%శీ%దించడంలో కృషి చేస్తా**

**జగిత్యాల జనవరి 28 (ప్రజామంటలు):** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా నూతన ఎస్పీ ఎగ్గడి భాస్కర్ హెచ్చరించారు. జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎగ్గడి భాస్కర్ తెలియజేసారు. జిల్లా ఎస్పీగా నియమించబడిన భాస్కర్ శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సింధు శర్మ నుండి భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. సింధుశర్మ మామూనూర్ 4 వ పోలీస్ బెటాలియన్ కు బదిలీ కాగా జగిత్యాలకు ఎస్పీ గా వచ్చిన భాస్కర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకున్న ఎస్పీ భాస్కర్ కు సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. జిల్లా పోలీస్ అధికారులు నూతన ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న డిఎస్పీలు రవీందర్ రెడ్డి, ప్రకాష్, రాఘవేందర్ రావు, ఎస్బిఐ శ్రీనివాస్, సీఐ లు



పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ సామన్య ప్రజలకు తనతో పాటు త మ అధికారుల చేత కూడ సేవలందిచడంలో కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని పేర్కొన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, చర్యలు తప్పవని, విద్వేషాలను రెచ్చగొట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ తెలియజేసారు.

# వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

**సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**జగిత్యాల జనవరి 28 (ప్రజామంటలు):** రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడ్డా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో వృద్ధుల ఆత్మహత్యలు-అభద్రత, నివారణ అన్న అంశముపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆత్మహత్యల వంటి భాదకర నిర్ణయం తీసుకొని తమ జీవితానికి ముగింపు కోరుతున్న వారిలో ఎక్కువ మంది వృద్ధులే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో వారి పోషణను కొందరు పిల్లలు పట్టించుకోక పోవడం వంటి విపరీత ధోరణులు కన్పిస్తున్నాయన్నారు. ఆర్థిక, ఆరోగ్య సమస్యల ఒత్తిళ్లతో పరిణితి తో మెలగాల్సిన వృద్ధులు తీరని అభద్రతకు గురవుతున్నారని, నివారించడానికి వారిని జాగ్రత్తగా చూసుకోవడం యువకులు, వారి పిల్లలతో సహా అందరి పవిత్ర కర్తవ్యమన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి బలమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం అత్యవసరమని ప్రభుత్వం గుర్తించాల న్నారు. వృద్ధాప్య జనాభా నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి ఆరోగ్య వ్యవస్థకు కొత్తరూపమివ్వాల్సిన అవసరం ఉందని,సీనియర్ సిటిజన్స్ కు బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో, రవాణా వ్యవస్థల వద్ద ఎక్కువ కాలం నిలబెట్టి ఉంచడం మన దేశ నాగరిక విలువలకు వ్యతిరేకమని వారికి సహకారాలు అందించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత రెడ్డి, బొల్లం విజయ్,



ఎం.డి. యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అశోక్ రావు, సత్యనారాయణ, డాక్టర్ రాజగోపాల్ చారి, బోబ్బాటి కరుణ, డిండిగాల విట్ఠల్, పబ్బా శివానందం, వేణుగోపాల్ రావు, మురళి, జిల్లా, డివిజన్, వివిధ మండలాల సీనియర్ సిటిజన్స్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈనెల 30న ఛలో హైదరాబాద్

**అనాధల అరి గోస దీక్ష ను విజయవంతం చేయాలి**

**జనగామ జనవరి 28 (ప్రజామంటలు):** ఈనెల 30న ఛలో హైదరాబాద్ అనాధల అరి గోస దీక్ష ను విజయవంతం చేయాలని ఎం.ఎస్.పి. (స్టే) ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సందేన రవీందర్ మాదిగ మండిపడ్డారు. లింగాలఘణపూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట అనాధ పిల్లల హక్కుల కోసం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి వి.హెచ్.పి.ఎస్. మండల కన్వీనర్ గద్దం సోమరాజు అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగం అమలై ఇప్పటికీ 74 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా అనాధలకి రాజ్యాంగ ఫలాలు అందడం లేదని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో అనాధలను గుర్తించి వారికి స్మార్ట్ కార్డులు, 5% శాతం రిజర్వేషన్ కల్పించి, కేజీ టు పీజీ వరకు రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు ఏర్పాటు చేసి విద్యా, ఉద్యోగం, సంక్షేమం, సంరక్షణ ప్రభుత్వ బాధ్యతేనని అనాధ పిల్లల హక్కుల విషయంలో కెసిఆర్ ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాకపోవడం దారుణమని, 7 సంవత్సరాల ఏడు నెలలు గడిసిపోయినా కూడా తాను ఇచ్చిన హామీలను మంత్రివర్గ ఉప సంఘపు సిఫారసులను సైతం గాలికి వదిలేసి అనాధ పిల్లలకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. అనాధ పిల్లలకిచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో వారి ఆవేదనను అర్థం చేసుకొని వారి హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకే అనాధ పిల్లల అరి గోస దీక్ష ఇందిరాపార్క్ దగ్గర జరగబోతున్నదని, దీనికి లింగాలఘనపూర్ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోని అనాధలు ఉంటే, తల్లి, తండ్రి లేని నిస్సహాయ స్థితిలో ఉన్న బాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి అరిగోసదీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.ఎఫ్, విహెచ్పిఎస్ నాయకులు మేడ శ్రీనివాస్ మాదిగ, గ్యార రామ నరసయ్య, ఆకుల నర్సింహులు, బర్రె కరుణాకర్, రాగల్ల మధు, గంగాదేవి శ్రీకాంత్, నక్క చందు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహంకాళి దేవాలయంలోని రుద్రాక్ష మండపానికి రూ. 1,00,116 లు సమర్పించుకున్న కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ దంపతులు

**సికింద్రాబాద్ రాంగోపాల్ డివిజన్ 28 జనవరి (ప్రజామంటలు):** శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం లో రథసప్తమి సందర్భంగా కోటి కుంకుమార్చన సందర్భంగా రాంగోపాల్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ దంపతులు 11 కిలోల కుంకుమ 11 కిలోల పసుపు సమర్పించారు. మరియు రుద్రాక్ష మండపానికి



లక్ష 116 రూపాయలు ఈవో మనోహర్ రెడ్డి కి సమర్పించారు. తదనంతరం బ్రాహ్మణ స్త్రీలకు సువాసిని పూజ కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమానికి చీర శ్రీకాంత్, చీర వసంత, చీర సుశీల, చీర మహేశ్వరి, డివిజన్ అధ్యక్షులు ఆకుల ప్రతాప్, దుర్గాప్రసాద్, చీర శ్రీనివాస్, సాయికుమార్. అభినవ్, చంద్రప్రకాశ్ సోనీ, నిర్మల, ఆషారాణి, కిరణ్, అంజు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహమేరా శాశ్వతం

**స్నేహితుడు తంగళ్ళపల్లి రాజు కుటుంబానికి స్నేహితుల చేయూత**

**రూ. 1 లక్ష 70 వేల సహాయం**

**భీమదేవరపల్లి జనవరి 28 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూరు గ్రామానికి చెందిన తంగళ్ళపల్లి రాజు ఇటీవల గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. రాజు గతంలో ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకునిగా



పనిచేసేవారు. ఆయనకి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. స్నేహితుని కుటుంబ దుస్థితిని చూసి చలించి పోయిన చిన్ననాటి స్నేహితులంతా కలిసి చేయి చేయి కలిపి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. తోటి మిత్రుల సహకారంతో 1,70,000 రూ. లను కూతురు మనస్వి పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి సర్టిఫికెట్ రాజు కుటుంబానికి అందజేసి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు లింగమూర్తి, రాజేందర్, మహేందర్, స్టాలిన్, సాంబరాజు, శ్యామల, కళావతి, భాగ్యలక్ష్మి, ఉమా, హసీనా తదితర మిత్రులందరు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయండి

**భీమదేవరపల్లి జనవరి 28 (ప్రజామంటలు):** మండలంలోని రత్నగిరి, కొత్తపల్లి, ముల్కనూర్, ధర్మారం, వంగర, కొత్తకొండ, మాణిక్యాపూర్ గ్రామాలలో మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలని డిఆర్





డిఓ పిడి శ్రీనివాస కుమార్ అన్నారు. మండలంలోని మన ఊరి మనబడి పథకం కింద ఎంపికైన పాఠశాలల పనులను శనివారం ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ తో కలిసి పరిశీలించారు. పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. మరుగుదొడ్లు, వంటగది, పాఠశాల ప్రహరీ, పంపు నిర్మాణ పనుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతగా ఉండాలని సూచించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వీరితోపాటు ఎంపీవో నాగరాజు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జనవరి 28 (ప్రజామంటలు):** పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ వారంలో జగిత్యాల నియోజకవర్గంలోని





వివిధ గ్రామాలకు చెందిన 36 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, డాక్టర్ విజయ్. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, నాయకులు జాన గోపి, బోగ అరవింద్ పాల్గొన్నారు.

## నేడే పద్మశాలీల ర్యాలీ, జాతీయ చేనేత ఐక్యవేదిక పిలుపు

**జగిత్యాల జనవరి (ప్రజామంటలు):** జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి కి మద్దతుగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి పద్మశాలి సమాజం జగిత్యాల నుండే రాజకీయ జైత్ర యాత్రని





ప్రారంభించాలని జాతీయ చేనేత ఐక్యవేదిక నిర్ణయించింది. రాజకీయ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన సమయం వచ్చిందని, ఆదివారం ఉదయం 11:00 గంటలకు జగిత్యాల చేరుకొని మార్కండేయ మందిరం నుండి ప్రారంభమయ్యే పద్మశాలి ర్యాలీలో పాల్గొనాలని అఖిల భారత పద్మశాలి సంఘం పిలుపునిచ్చింది.

## విపత్తులపై
# అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం జనవరి 28 (ప్రజామంటలు):** మండలంలోని ఎర్దండి గ్రామంలో (ఎన్డిఆర్ఎఫ్) నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యపు, విపత్తులు మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలోవచ్చే ఆకస్మిక విపత్తులపై క్షుణ్ణంగా అర్థమయ్యేలా కళ్ళకద్దినట్టు చూపుతూ అన్నింటిపై అవగాహన కల్పించారు. పాముకాటు, నీటిలో మునిగిపోవడం, వరదల్లో చిక్కుకోవడం, మొదలగు విపత్తుల





సమయంలో ప్రథమ చికిత్స గా సిపిఆర్ పద్ధతిని ఎలా వాడాలో అందరికి అర్థమయ్యేరీతిలో వివరించారు. కార్యక్రమ అనంతరం జిల్లాలో ఉత్తమ తహశీల్దార్అధికారిగా గుర్తింపు పొందిన తహసిల్దార్ మహేశ్వర్ కి మరియు కార్యక్రమం నిర్వహించిన ఎన్ డి ఆర్ ఎఫ్ బృందానికి గ్రామస్తులు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వర్, ఫైర్ ఆఫీసర్ మెట్ పల్లి బి. మల్లికార్జున్ యాదవ్, ఎన్డిఆర్ఎఫ్ 10 బిఎన్ టర్మ్ కమాండర్ టిహెచ్ బిథిన్ సింగ్, ఎన్. నాగేశ్వర్, ఎన్డిఆర్ఎఫ్ 10 బిఎన్ హెచ్సి, గ్రామసర్పంచ్ కల్లెడ లక్షణ గంగాధర్, ఉప సర్పంచ్ బట్టు రాజశేఖర్, ఎంపీటీసీ బాశెట్టి రాధ గణేష్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో
# యువకుడు మృతి

**హుస్నాబాద్ 28 జనవరి (ప్రజామంటలు):** అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ లో కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం.... హుస్నాబాద్ పట్టణంలో కస్తూర్బా కాలనీ నివాసంలో ఉంటున్న గడ్డం ప్రవీణ్ (22) పొట్లపల్లి గ్రామానికి చెందిన ఓ యువతుని ప్రేమించాడు. అయితే ఆ ప్రేమ విఫలమైందనే కారణంతోనే హుస్నాబాద్ శివారులో డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న మామిడి తోటల ఒక చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడినట్లు తెలుస్తుంది. ఘటన స్థానంలో రెండు వాటర్ బాటిల్స్ గ్లాసులు పడి ఉండడంతో ప్రవీణ్ని ఉరేసుకునే సమయంలో యువతి కూడా మామిడి తోటలో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రవీణ్ ఉరేసుకున్న సమయంలో ఇద్దరికీ తగాదా జరిగిందని ఈ



క్రమంలో యువతీ కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే ప్రవీణ్ మృతి చెందినట్లు చెబుతున్నారు. కాగా ఉరేసుకొని చనిపోయాడా లేదా ఎవరైనా చంపారా? అనే విషయాలపై పోలీసులు నిజాలను నిగ్గు తేల్చేసిన అవసరం ఉంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 5వేల కోట్లతో ముదిరాజ్
# కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**సికింద్రాబాద్ జనవరి 28 (ప్రజామంటలు):** రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం కలిగిన ముదిరాజ్ కమ్యూనిటీపై ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం ఆయన సికింద్రాబాద్ లో మీడియాతోమాట్లాడుతూ.... రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ ల ఓట్లను పొందుతున్న పాలకులు ఎన్నికల తర్వాత ముదిరాజ్ లను పూర్తిగా మరచి పోతున్నారని విమర్శించారు. ఇక ముదిరాజ్ ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకులను వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపించడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి, ముదిరాజ్ ల సంక్షేమం కోసం రూ 5వేల కోట్లతో ప్రత్యేకంగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చిరకాల డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి ముదిరాజ్ లను మార్చాలని డిమాండ్ చేశారు.



# 'వినోదయ సిత్తం' రీమేక్కు ఓకే



పవర్ స్టార్ పవన్కల్యాణ్ చేతిలో ప్రస్తుతం బోలెడన్ని సినిమాలున్నాయి. వరుస సినిమాలతో ఆయన బిజీగా ఉన్నారు. కొన్ని సెట్స్పై ఉండగా మరికొన్ని స్క్రిప్ట్ దశలో ఉన్నాయి. వీటి మధ్యలో మరో కొత్త సినిమాని మొదలుపెట్టారు. అదే... 'వినోదయ సిత్తం' రీమేక్. తమిళంలో విజయవంతమైన ఈ సినిమా తెలుగు రీమేక్లో తన మేనల్లుడు సాయి తేజ్తో కలిసి నటిస్తున్నారు పవన్కల్యాణ్. ఇప్పటికే ఈ చిత్రానికి కొబ్బరికాయా కూడా కొట్టారు. కానీ ఆ తర్వాతే ఏమి అప్డేట్స్ లేవు. ఇలా అభిమానులను ఎప్పటి నుంచో ఊరిస్తున్న ఈ సినిమా.. కథలో మార్పులు డేట్స్ సర్దుబాట్లు.. ఇలా పలు కారణాల వల్ల ఆలస్యం అవుతూ వస్తోంది. అయితే తాజాగా మరో వార్త ఒకటి బయటకు వచ్చింది. అదేంటంటే కథలో మార్పులు జరుగుతున్నాయని క్లారిటీ వచ్చింది. అయితే ఒరిజినల్ స్క్రిప్ట్ దెబ్బ తినకుండా మెయిన్ థీమ్ అలానే ఉండేలా చేస్తున్నారని తెలిసింది. ఏదేమైనప్పటికీ ఈ చిన్న అప్డేట్ వచ్చేసరికి మళ్లీ సినిమాపై ఆడియెన్స్కు ఆసక్తి పెరిగిపోయింది. ఎప్పుడు వస్తుందాని తెగ ఆరాటపడుతున్నారు. మాతృకని తెరకెక్కించిన సముద్రఖని ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ రచన చేశారు. ఇందులో పవన్కల్యాణ్ మనిషి రూపంలోని దేవుడిగా కనిపిస్తారని సమాచారం. ఇకపోతే పవన్ చేస్తున్న సినిమాల్లో ఒకటి క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న 'హరిహర వీరమల్లు'. చారిత్రక నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో పవన్ గజదొంగగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయిన వెంటనే తమిళంలో మంచి విజయాన్ని అందుకున్న ఈ 'వినోదయ సిత్తం' రీమేక్లో నటిస్తారని తెలిసింది. మరోవైపు హరీశ్ శంకర్తో భవదీయుడు భగత్సింగ్ పట్టాలెక్కించనున్నారు.



# బుట్టబొమ్మ ట్రైలర్ విడుదల




## గ్రామీణ నేపథ్యంలో లవ్స్టోరీ

అనిఖా సురేంద్రన్ హీరోయిన్ గా తెలుగులో నటించిన మొదటి సినిమా 'బుట్టబొమ్మ'. ఫిబ్రవరి 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను మేకర్స్ వదిలారు. హీరో విశ్వక్ సేన్ ట్రైలర్ ను రిలీజ్ చేశాడు. గ్రామీణస్థాయిలో ఉండే ప్రేమ కథగా ట్రైలర్ ఆకట్టుకుంటోంది. సూర్య వశిష్ఠ, అనిఖ ప్రేమికులుగా నటించిన ఈ సినిమాలో, ప్రతినాయకుడిగా అర్జున్ దాస్ కనిపించనున్నాడు. శౌరి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రాన్నిసితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. గోపిసుందర్ సంగీతం అందిస్తున్నాడు. నవ్య స్వామి, నర్రా శ్రీను, పమ్మి సాయి, మిర్చి కిరణ్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. కొత్త దర్శకుడు శౌరి చంద్రశేఖర్ టీ రమేష్ తెరకెక్కించగా.. సితార నాగవంశీ – త్రివిక్రమ్ సంయుక్తంగా నిర్మించారు. గ్రామీణ నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ.. మధ్యలో వచ్చిన ఓ వ్యక్తి సృష్టించే అల్లకల్లోలం చుట్టూ తిరిగే ఈ సినిమా ఫిబ్రవరి నాలుగో తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ ను శనివారం రిలీజ్ చేసింది చిత్ర బృందం. అయితే ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించి మరీ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి దర్శక నిర్మాతలతో పాటు నటీనటులు హాజరు అయ్యారు.

## కీరవాణిపై
# ఎఆర్ రహమాన్ కీలక వ్యాఖ్యలు

### అంతా అయిపోయిందనుకున్న టైమ్లో కీరవాణి లేచాడు

సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి గురించి మ్యూజిక్ మాస్టో ఏఆర్ రెహమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ నామినేషన్ లో నిలిచినందుకు ఆయన కీరవాణిని ప్రశంసించారు. ఈ నేపథ్యంలోనే ఒకప్పుడు కీరవాణిని తక్కువగా అంచనా వేశారని, 2015లో కీరవాణి రిటైర్ అవ్వబోతున్నట్టు కూడా వార్తలు వచ్చినట్టు రెహమాన్ చెప్పారు. కీరవాణి గొప్ప సంగీత విద్వాంసుడని, కానీ ఆయన్ని కూడా ఒకప్పుడు పట్టించుకోలేదన్నారు. ఆ టైంలో ఆయన సంగీతాన్ని విడిచిపెట్టి, రిటైర్ అవ్వాలని అనుకున్నాడని తెలిపారు. కానీ నిజానికి కీరవాణి కెరీర్ అప్పుడే మొదలైందన్నారు. ఇదే విషయాన్ని తన స్టూడెంట్స్ కు కూడా చెబుతానన్న రెహమాన్.. కెరీర్ ముగిసిపోయింది అనుకున్న తరుణంలో కొత్త ఆశలతో ఎలా ముందుకు సాగుతుందో ఆయన్ని చూస్తే తెలుస్తుందని రెహమాన్ స్పష్టం చేశారు. 1990 లో తెలుగు సినిమా కల్కితో కీరవాణి సంగీతరంగ ప్రవేశం చేసారు. అయితే కొన్ని కారణాల వల్ల సినిమా విడుదల కాలేదు. 1991లో రామ్ గోపాల్ వర్మ తీసిన క్షణం క్షణం సినిమాతో కీరవాణి స్వరకర్తగా పేరు తెచ్చుకున్నారు. మూడు సంవత్సరాల తరువాత మహేష్ భట్ క్రిమినల్ (1994) ద్వారా బాలీవుడ్ లోకి కీరవాణి అరంగేట్రం చేసాడు.





# చిత్రరంగంలోకి క్రికెటర్ ధోనీ

### భార్య సాక్షితో కలసి సినిమా నిర్మాణం

టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని సినీ రంగంలో అడుగుపెట్టాడు. తన భార్య సాక్షితో కలిసి ధోని ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై ఆయన సినిమాలు నిర్మించబోతున్నాడు. తాజాగా తమ బ్యానర్పై రూపొందబోతున్న ఫస్ట్ మూవీ టైటిల్ ను ప్రకటించారు. ఈ చిత్రానికి ఎల్జీఎం అనే క్రేజీ టైటిల్ ఖరారు చేశారు. చెన్నైలోఈ చిత్రానికి



సంబంధించి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ధోని భార్య సాక్షి క్లాప్ కొట్టి చిత్రాన్ని ప్రారంభించారు. కొత్త దర్శకుడు రమేష్ తమిళమణి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ధోని నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. ఈ సినిమాలో లవ్ టు డే హీరోయిన్ఇవాన, తెలుగు జెర్సీ మూవీ నటుడు హరీష్ కల్యాణ్ జంటగా నటిస్తున్నారు. నటి నదియా,కమెడీయన్? యోగిబాబు ఇందులో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఇతర సాంకేతిక, నటీనటుల వివరాలు త్వరలో తెలియజేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది.

# రైటర్ పద్మభూషణ్గా సుహాస్

ఇటీవలే అడివిశేష్ నటించిన హిట్ 2లో కీలక పాత్రలో నటించాడు కలర్ఫొటో ఫేం సుహాస్. ఈ యువ నటుడు ప్రస్తుతం రైటర్ పద్మభూషణ్గా కనిపించబోతున్నాడు. ఫన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా తెరకెక్కుతున్న ఈ మూవీ ఫిబ్రవరి 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ ప్లాన్ ను మొదలు పెట్టింది సుహాస్ టీం. తెలుగు రాష్ట్రాల్లో ప్రీరిలీజ్ స్క్రీనింగ్స్ ఏర్పాటు చేశారు. విజయవాడ నుంచి ప్రమోషన్ ఎ÷–లాన్ షురూ చేశారు. దీంతోపాటు గుంటూరు, భీమవరం, కాకినాడ, వైజాగ్, హైదరాబాద్లో ప్రమోషనల్ టూర్ ప్లాన్ చేశారు. సినిమా పట్ల మేకర్స్ ఫుల్ కాన్ఫిడెంట్గా ఉన్నట్టు ఈ షోస్ ద్వారా తెలుస్తోందంటున్నారు సినీ జనాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్కు మంచి స్పందన వస్తోంది. మరి రైటర్ పద్మభూషణ్గా సుహాస్ ఎలా ఎంటర్టైన్ చేస్తాడనేది చూడాలి. ఈ మూవీలో వృత్తిపరమైన కష్టాలు ఎదుర్కొనే అప్కమింగ్ రైటర్గా కనిపించనున్నాడు సుహాస్. ఈ సినిమాతో డైరెక్టర్గా షణ్ముఖ ప్రశాంత్ తన అదృష్టాన్ని పరీక్షించుకో బోతున్నాడు. ఈ చిత్రంలో ఆశిష్ విద్యార్థి, రోహిణి మొల్లేటి, గోపరాజు రమణ, శ్రీ గౌరి ప్రియ ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ మనోహరన్ సమర్పణలో లహరి ఫిలిమ్స్ –ఛాయ్ బిస్కెట్ ఫిలిమ్స్ బ్యానర్లపై అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర, చంద్రు మనోహర్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు శేఖర్ చంద్ర, కల్యాణ్ నాయక్ సంగీతం అందిస్తున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com